రిపోర్టర్లు కావలెను

'ఆకాంక్ష' దినపత్రికలో పని చేయడానికి స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకవర్గ రిపోర్టర్లు, మండల రిపోర్టర్లు కావలెను

Web Site : akankshanews.com

: akankshanewsdaily@gmail.com

ఆకాంక్ష దైలీ దినపత్రిక


స్టాఫ్ రిపోర్టర్లు

నియోజకవర్గ రిపోర్టర్లు కావలెను

ఎడిటర్ : పెనుగొండ సతీష్, సెల్ : 8333818121


# ఆకాంక్ష

తెలుగు డైలీ దినపత్రిక

రామాంజనేయ దస్తావేజు లేఖరి

రామగుండం సబ్ రిజిస్టర్ ఆఫీస్ ఎదురుగ

డాక్యుమెంట్ రైటర్

రిజిస్ట్రేషన్లు, E.C లు, దస్తావేజుల నకల్, మార్కెట్ వ్యాల్యు, మ్యారేజ్ రిజిస్ట్రేషన్లు చేయబడును.



పబ్లిషింగ్ : తెలంగాణ గురువారం 15 -05-2025 సంపుటి : 01 సంచిక ;157 ఎడిటర్ : పెనుగొండ సతీష్ పేజీలు : 08 వెల ; 5 రూ/-

published Frome : Hyderabadh, vijayavada, karimnagar, chitur, khammam, warangal, nalgonda, rajamandri, visakapatnam, mahabub nagar, prakasham,nijambad, rajana sirisilla




# పేకమేడల్లా కూలుతున్న ప్రాజెక్టులు

### జలసౌధలో ఇంజనీర్లకు నియామక పత్రాల అందజేసిన రేవంత్


- గత పాలకుల తప్పిదాలతో తీరని నష్టం
- తెలంగాణ పునర్నిర్మాణంలో భాగస్వామ్యులు కండి



**హైదరాబాద్, మే14 (ఆకాంక్ష):** గత పాలకుల తప్పిదాల వలన ప్రాజెక్టులు పేకమేడల్లా కూలుతున్నాయని, ఏ ప్రాజెక్టు ఎప్పుడు కూలుతుందో అర్థం కాని పరిస్థితి ఉందని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. కానీ కాంగ్రెస్ హయాంలో కట్టిన ప్రాజెక్టులు ఇప్పటికీ చెక్కు చెదరడం లేదని తెలిపారు. నీళ్లకోసం ఎంత పరితపించామో తెలుసని.. తెలంగాణ ప్రజల అతి పెద్ద సెంటిమెంట్ నీళ్లేనని, యుద్ధ ప్రాతిపదికన ప్రాజెక్టులన్నీ పూర్తి చేసి ప్రతి ఎకరాకు నీళ్లందిస్తామని చెప్పారు. జలసౌధలో ఏర్పాటు- చేసిన కొలువుల జాతర కార్యక్రమంలో పాల్గొన్న సీఎం.. 400 మంది ఇంజనీర్లకు నియామక పత్రాల అందజేశారు. ఈ, జేటీవో పోస్టులకు ఎంపికైన వారికి సీఎం చేతుల మీదుగా నియామక పత్రాలు అందజేశారు. ఉద్యోగాలు సంపాదించిన అందరికీ అభినందనలు తెలిపిన సీఎం.. ఈ ఉద్యోగాలు నెల నెలా జీతాలు తీసుకునే ఉద్యోగాలు కావని అన్నారు. ఎంపికైన ఉద్యోగులు తెలంగాణ పునర్నిర్మాణంలో భాగస్వామ్యులు కావాలని పిలుపునిచ్చారు. ఉద్యోగాలకు ఎంపికైన వారు వ్యవసాయ కుటుంబం నుంచి వచ్చినవారేనని, రైతులను ఆత్మ గౌరవంతో బతికేలా చూస్తున్నామని చెప్పారు. చిత్తశుద్ధితో పని చేసి తెలంగాణ పునర్నిర్మాణంలో కీలక భాగస్వామ్యం కావాలని సూచించారు. అలాగే ప్రాజెక్టుల నాణ్యత



## భారత నూతన ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బీఆర్ గవాయ్



**న్యూ ఢిల్లీ, మే14 (ఆకాంక్ష) :** భారత సుప్రీంకోర్టు 52వ ప్రధాన న్యాయమూర్తిగా జస్టిస్ భూషణ్ రామకృష్ణ గవాయ్ (బీఆర్ గవాయ్) పదవిని అలంకరించారు. భారత ప్రధాన న్యాయమూర్తి అయిన ఆరవ మరాఠీ వ్యక్తి జస్టిస్ భూషణ్ గవాయ్. ఆయన కంటే ముందు, జస్టిస్ పి.బి. గజేంద్ర గడ్కర్, జస్టిస్ వై.వి. చంద్రచూడ్, జస్టిస్ శరద్ బాబ్డే, జస్టిస్ ఉదయ్ ఉమేష్ లలిత్, జస్టిస్ డి.వై. చంద్రచూడ్ సీజేఐలుగా పనిచేశారు. అంతేకాదు, నాగ్‌పూర్ నుంచి భారత ప్రధాన న్యాయమూర్తి పదవిని చేపట్టిన మూడో వ్యక్తి జస్టిస్ గవాయ్. ఆయన కంటే ముందు, జస్టిస్ శరద్ బాబ్డే, జస్టిస్ ఎం. హిదయతుల్లా ఈ పదవి చేపట్టారు. నేపథ్యంలో జస్టిస్ బీఆర్ గవాయ్ ప్రయాణం, ఆయన నేపథ్యం, కీలక తీర్పులను ఒకసారి చూద్దాం. మహారాష్ట్రలోని అమరావతి నగరంలో భూషణ్ రామకృష్ణ గవాయ్ 1960 నవంబర్ 24న జన్మించారు. ఆయన రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా నాయకుడైన రామకృష్ణ సూర్యభాన్(ఆర్ఎస్) గవాయ్ కుమారుడు. ఆర్ఎస్ గవాయ్

మిగతాది 2 లో...

## నేరుగా విద్యార్థుల బ్యాంక్ ఖాతాల్లోకి కాస్మోటిక్ ఛార్జీలు!

### తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం



**హైదరాబాద్, మే14 ( ఆకాంక్ష):** తెలంగాణలోని వివిధ సోషల్ వెల్ఫేర్, మైనారిటీ వెల్ఫేర్, ట్రైబల్ వెల్ఫేర్, రెసిడెన్షియల్ వసతి గృహాలలో మెరుగైన సేవలు అందించడానికి తగిన ప్రణాళికలు సిద్ధం చేయాలని అధికారులను సీఎస్ కె రామకృష్ణారావు ఆదేశించారు. సీఎం రేవంత్ రెడ్డి దేశాల మేరకు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణా రావు మంగళవారం రాష్ట్ర సచివాలయంలో రాష్ట్రంలోని ప్రభుత్వ సాంఘిక, గిరిజన, మైనారిటీ వసతి గృహాల నిర్వహణపై ఉన్నతస్థాయి సమీక్ష సమావేశం నిర్వహించారు.రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ వసతి గృహాలలో నాణ్యమైన భోజనం, చక్కటి మౌలిక సదుపాయాలను ఏర్పాటు చేయాలని ఆదేశించారని, ఆ మేరకు అధికారులు చర్యలు తీసుకోవాలని సిఎస్ సూచించారు. విద్యార్థులకు కాస్మోటిక్ చార్జీలు ( చెల్లింపులను నేరుగా విద్యార్థుల బ్యాంక్ అకౌంట్ లోకి జమ చేసేందుకు ప్రతిపాదనలను సిద్ధం చేయాలన్నారు. అదేవిధంగా డెబిట్ కార్డు తరహాలో ఒక స్మార్ట్ కార్డును అందించడం వల్ల విద్యార్థులకు బ్యాంకింగ్ సేవలపై అవగాహన ఏర్పడుతుందని సిఎస్ పేర్కొన్నారు.

మిగతాది 2 లో...

## పేదల జీవితాలతో ఎందుకీ చెలగాటమా!?

### రాహుల్‌జీ.. మీ కాంగ్రెస్ ప్రభుత్వానికి సిగ్గుందా?

మిస్ వరల్డ్ పోటీదారుల కోసం మూర?పు చర్య

నిరుపేదల గుడిసెలు, షాపులు కూల్చివేయడం ఏంటి??

బుల్డోజర్లతో పేదల ఇండ్లు కూల్చివేస్తున్నారు

మీకు బుల్డోజర్ కంపెనీలతో రహస్య ఒప్పందం ఉందా?

200 కోట్ల రూపాయలకు పైగా ప్రజా ధనాన్ని వృథా ఖర్చు


కాంగ్రెస్ ప్రభుత్వంపై కేటీఆర్ విమర్శలు

**హైదరాబాద్, మే14 ( ఆకాంక్ష):** మిస్ వరల్డ్ కంటెస్టెంట్స్ వరంగల్, ములుగు జిల్లాల పర్యటనకు రానున్నారని తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన చర్యలు ప్రజాగ్రహానికి గురిచేస్తున్నాయి. ప్రతిపక్ష బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కాంగ్రెస్ ప్రభుత్వంపై విమర్శలు గుప్పించారు. మీ కాంగ్రెస్ ప్రభుత్వానికి బుల్డోజర్ కంపెనీలతో రహస్య ఒప్పందం ఉందా? అని రాహుల్ గాంధీని ఎక్స్

మిగతాది 2 లో...

## లక్డీకపూల్‌లో మాజీ సీఎం రోశయ్య కాంస్య విగ్రహం!

### మెట్రో స్టేషన్ సమీపంలో ప్రతిష్ఠాపనకు నిర్ణయం



**హైదరాబాద్, మే14 ( ఆకాంక్ష):** ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత దివంగత కొణిజేటి రోశయ్య స్మారకార్థం ఆయన కాంస్య విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (జీహెచ్ఎంసీ) నిర్ణయించింది. ఆయన చేసిన సేవలకు గుర్తింపుగా ఈ నిర్ణయం తీసుకుంది. హైదరాబాద్ నగరంలోని లక్డీకపూల్ మెట్రో స్టేషన్ సమీపంలో ఉన్న కూడలిలో ఈ విగ్రహాన్ని ప్రతిష్ఠాపించనున్నారు. తొమ్మిది అడుగుల ఎత్తు ఉండే ఈ కాంస్య విగ్రహం ఏర్పాటుకు సంబంధించి జీహెచ్ఎంసీ అధికారులు ఇప్పటికే టెండర్ నోటిఫికేషన్‌ను

మిగతాది 2 లో...

## 21రోజుల్లో 31మంది మావోయిస్టులు మృతి

### కర్రెగుట్టలో కొనసాగుతున్న ఆపరేషన్? కగార్

సీఆర్?పీఎఫ్ డీజీ, చత్తీస్?గఢ్? డీజీపీ వెల్లడి



**హైదరాబాద్, మే14 ( ఆకాంక్ష):** ఛత్తీస్?గఢ్?-తెలంగాణ సరిహద్దు కర్రెగుట్టలో జరిగి భారీ నక్సల్? ఆపరేషన్స్?లో మావోయిస్టులకు భారీగానే ఎదురుదెబ్బ తగిలింది. ఆపరేషన్? కగార్? పేరుతో చేపట్టిన ఆపరేషన్?లో భద్రతా దళాలు 31మంది నక్సలైట్లను హతమార్చినట్లు ఛత్తీస్?గఢ్ పోలీసులు, సీఆర్?పీఎఫ్ అధికారులు తెలిపారు. బుధవారం బీజాపూర్?లో జరిగిన విలేకరుల సమావేశంలో ఆపరేషన్?కు సంబంధించిన విషయాలు వెల్లడించారు. ఈ సమావేశంలో సీఆర్?పీఎఫ్ డీజీ, చత్తీస్?గఢ్? డీజీపీ పాల్గొన్నారు.'కర్రెగుట్ట కొండలు చుట్టూ ఏప్రిల్ 21న ఆపరేషన్? కగార్ పేరుతో దీనిని ప్రారంభించాం. దాదాపు 21 రోజులు పాటు జరిగిన భారీ ఆపరేషన్?లో దాదాపు 20,000మంది సిబ్బంది పాల్గొన్నారు. చత్తీస్?గఢ్? పోలీసులు, సీఆపీఎఫ్? సిబ్బంది ఉన్నారు. మే 11న ఆపరేషన్?ను

మిగతాది 2 లో...

## లీగల్ పోస్టులను మహిళలకు ఎందుకు ఇవ్వడం లేదు?

### కేంద్ర ప్రభుత్వానికి సుప్రీంకోర్టు సూటి ప్రశ్న



**న్యూఢిల్లీ, మే14 ( ఆకాంక్ష):** ఇండియన్ ఆర్మీలోని జడ్జి అడ్వొకేట్ జనరల్ (లీగల్) బ్రాంచీ పోస్టుల్లో మహిళా అధికారులు తక్కువగా ఉండటంపై సుప్రీంకోర్టు తీవ్ర అసహనం వ్యక్తం చేసింది. ఆ పోస్టులకు స్త్రీ-పురుష నిష్పత్తి వర్తించదని నిబంధన ఉన్నప్పటికీ కేంద్ర ప్రభుత్వం దీనిని ఎందుకు అనుసరించడం లేదని అడిగింది. రఫేల్ లాంటి అత్యాధునిక యుద్ధ విమానాలనే అమ్మాయిలు నడుపుతున్నప్పుడు, మరి వారికి లీగల్ పోస్టులను ఎందుకు ఇవ్వడం లేదని కేంద్రాన్ని సూటిగా ప్రశ్నించింది.భారత సైన్యంలోని జడ్జి అడ్వొకేట్ జనరల్ లీగల్ పోస్టుల కోసం ఇటీవల నిర్వహించిన పరీక్షల్లో అఘ్నూర్ కౌర్, ఆస్థ త్యాగీ అనే ఇద్దరు మహిళా అధికారులు వరుసగా 4, 5వ ర్యాంకులు సాధించారు. అయినప్పటికీ వారిని విధుల్లోకి

మిగతాది 2 లో...

## నేటినుండి కాళేశ్వరం సరస్వతి పుష్కరాలు

### హారతి కార్యక్రమాన్ని ప్రారంభించనున్న సిఎం రేవంత్



- 12 ఏళ్ల తరువాత జరుతున్న పుష్కరాలు
- పుష్కరాలకు అన్ని ఏర్పాట్లు పూర్తి
- రూ.25 కోట్లు మంజూరు చేసిన ప్రభుత్వం
- సరస్వతి పుష్కరాలకు ఆర్టీసీ సన్నద్ధం
- హైదరాబాద్ నుంచి కాళేశ్వరానికి ప్రత్యేక బస్సులు

## రాష్ట్రంలో 20 శాతం మేర పశుసంపత్తి వృద్ధి లక్ష్యం

### బయోలంపివాక్సిన్?ను ఆవిష్కరించిన సీఎం చంద్రబాబు

ఆ లక్ష్యాన్ని చేరుకోవడంలో వ్యాక్సిన్ కీలక పాత్ర

వ్యాక్సిన్ అందుబాటులోకి రావడం సంతోషంగా ఉంది

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు



**అమరావతి, మే14 (ఆకాంక్ష):** భారత్ బయోటెక్ అనుబంధ సంస్థ బయోవెట్ రూపొందించిన లంపీ స్కిన్ డిసీజ్ వ్యాక్సిన్

మిగతాది 2 లో...

# భారత నూతన ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బీఆర్ గవాయ్

అమరావతి నుంచి లోక్‌సభ ఎన్నికల్లో పోటీ చేసి పార్లమెంటు సభ్యుడిగా ఎన్నికయ్యారు. ఆ తర్వాత రాజ్యసభ ఎంపీగా కూడా పనిచేశారు. కేరళ, బిహార్ గవర్నర్‌గా పనిచేశారు. ఆయన దీక్షభూమి స్మారక కమిటీ అధ్యక్షుడు కూడా. అమరావతిలో భూషణ్ గవాయ్ ప్రాథమిక విద్యను అభ్యసించారు. ముంబయిలో న్యాయవిద్యను చదివారు. 1985 మార్చి 16న బార్ కౌన్సిల్ సభ్యుడయ్యారు. 1987 వరకు హైకోర్టు మాజీ న్యాయమూర్తి, మాజీ అడ్వకేట్ జనరల్‌తో కలిసి పనిచేశారు. గవాయ్ 1987లో బాంబే హైకోర్టులో స్వతంత్ర న్యాయవాద వృత్తిని ప్రారంభించి 1990 వరకు స్వతంత్రంగా ప్రాక్టీస్ చేశారు. తరువాత నాగ్‌పూర్‌కు వెళ్లి అక్కడే స్థిరపడ్డారు. బాంబే హైకోర్టు నాగ్‌పూర్ బెంచ్‌లో ఆయన న్యాయవాద వృత్తిని కొనసాగించారు. నాగ్‌పూర్, అమరావతి మున్సిపల్ కార్పొరేషన్లకు, అలాగే అమరావతి విశ్వవిద్యాలయానికి స్టాండింగ్ కౌన్సెల్‌గా పనిచేశారు . 1992 ఆగస్టు నుంచి 1993 జులై వరకు, బాంబే హైకోర్టు నాగ్‌పూర్ బెంచ్‌లో గవాయ్ అసిస్టెంట్ గవర్నమెంట్ ప్లీడర్, అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్ పదవులను నిర్వహించారు. హైకోర్టు నాగ్‌పూర్ బెంచ్‌కు 2000 జనవరి 17న పబ్లిక్ ప్రాసిక్యూటర్‌గా ఆయన నియమితులయ్యారు. 2003 నవంబర్ 14న హైకోర్టు అదనపు న్యాయమూర్తిగా పదోన్నతి పొందారు. ఆ తర్వాత, 2005 నవంబర్ 12న బాంబే హైకోర్టు శాశ్వత న్యాయమూర్తి అయ్యారు గవాయ్. అక్కడ ఆయన అనేక కీలక తీర్పులు ఇచ్చారు. హైకోర్టు న్యాయమూర్తిగా 14 సంవత్సరాలు పనిచేసిన తర్వాత, 2019 మే 24న సుప్రీంకోర్టు న్యాయమూర్తిగా పదోన్నతి పొందారు గవాయ్. భారత ప్రధాన న్యాయమూర్తిగా బాధ్యతలు స్వీకరించడానికి సిద్ధమవుతున్న జస్టిస్ గవాయ్ ఆరు నెలల పాటు ఆ పదవిలో ఉంటారు. 2025 నవంబర్ 23న పదవీ విరమణ చేస్తారు.

# రాష్ట్రంలో 20 శాతం మేర పశుసంపత్తి వృద్ధి లక్ష్యం



బయోలంపివాక్సిన్?ను ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు లాంఛనంగా ఆవిష్కరించారు. విజయవాడలో పశు సంవర్ధకశాఖ-జీఎఫ్ఎస్టీ సంయుక్త ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన లైవ్‌స్టాక్ టెక్ ఏఐ 2.0 కాన్‌క్లేవ్‌లో ఈ టీకాను ఆవిష్కరించారు. ఈ వ్యాక్సిన్ పశువుల ఆరోగ్యాన్ని మెరుగుపరచడం, వ్యాధిలేని పశుపోషణను ప్రోత్సహించడం ద్వారా రైతులకు, పశు సంపత్తి యజమానులకు మేలు చేస్తుందని బయోవెట్ ప్రతినిధులు సీఎంకు వివరించారు. ప్రపంచంలోనే తొలి, అత్యంత సురక్షితమైన మార్కర్ వ్యాక్సిన్‌గా ఇది గుర్తింపు పొందిందని బయోవెట్ ప్రతినిధులు చంద్రబాబుకు వివరించారు. లంపీ స్కిన్ వ్యాధి నిర్ధారణ, నియంత్రణకు ఇది ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. సెంట్రల్ డ్రగ్స్ స్టాండర్డ్ కంట్రోల్ ఆర్గనైజేషన్ నుంచి బయోలపివాక్సిన్ ఆమోదం పొందినట్లు చెప్పారు. మన దేశంలో తయారై ప్రపంచ ప్రమాణాలకు అనుగుణంగా వ్యాక్సిన్ అందుబాటులోకి రావడం సంతోషంగా ఉందని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు. పశుపోషణ రంగ అభివృద్ధికి ఇది ఎంతో దోహదం చేస్తుందని చెప్పారు. రాష్ట్రంలో పశుసంపత్తి వృద్ధి లక్ష్యం 20 శాతం మేర ఉందని ఈ వ్యాక్సిన్ ఆ లక్ష్యాన్ని చేరుకోవడంలో కీలక పాత్ర పోషిస్తుందని చంద్రబాబు ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ టీకా ప్రతి ఏడాది ఒక్కసారి మూడు నెలల పైబడి ఉన్న పశువులకు ఇవ్వాల్సి ఉంటుంది. బయోవెట్ సంస్థ బెంగళూరులోని తమ ఉత్పత్తి కేంద్రాల ద్వారా 500 మిలియన్ డోసుల ఉత్పత్తి సామర్థ్యం కలిగి ఉంది. ఈ వ్యాక్సిన్ గ్రామాల్లో పశువుల ఆరోగ్యాన్ని కాపాడటంలో, డైరీ రంగ అభివృద్ధి, గ్రామీణ జీవనోపాధిని పరిరక్షించడంలో గణనీయంగా సహాయపడుతుందని సంస్థ ప్రతినిధులు అధికారులకు తెలిపారు. మరోవైపు పశువుల్లో కాప్రిపాక్స్‌వైరస్ కారణంగా లంపీ స్కిన్ వ్యాధి సంభవిస్తుందని నిపుణులు పేర్కొన్నారు. ఇది గోట్‌పాక్స్, షీప్‌పాక్స్ కుటుంబానికి చెందిన వైరస్ అని తెలిపారు. ఇది సోకిన పశువులు జ్వరం బారినపడడమే కాకుండా వాటి చర్మంపై గడ్డలు ఏర్పడుతాయని చెప్పారు. వాటిపై రక్తాన్ని పీల్చే దోమలు, పురుగులు వాలి కుట్టినప్పుడు తీవ్ర రక్తస్రావం అవుతుందన్నారు. ఫలితంగా కొన్ని రోజుల్లోనే అవి బరువు కోల్పోవడంతోపాటు పాల దిగుబడి తగ్గిపోతుందని వెల్లడించారు. దీంతో పాటు శ్వాస, లాలాజల స్రావాలు కూడా మరింత ఎక్కువై పశువుల మరణానికి దారితీస్తుందని తెలియజేశారు.

## నేరుగా విద్యార్థుల బ్యాంక్ ఖాతాల్లోకి

విద్యార్థులు వారికి కావాల్సిన సబ్బులు, కాస్మోటిక్ వస్తువులు కొనుగోలు చేసుకోవడానికి మహిళా సంఘాలు నిర్వహిస్తున్న మొబైల్ విక్రయకేంద్రాలతో సమన్వయం చేసుకోవాలని పేర్కొన్నారు. రాబోయే విద్యాసంవత్సరానికి సంబంధించి ప్రభుత్వ వసతి గృహాలకు సరిపడ నాణ్యమైన సరుకులు, విద్యార్థుల టెక్స్ బుక్స్, నోట్ బుక్స్, యూనిఫామ్స్, బెడ్ షీట్లు, కార్పెట్స్, స్కూల్ బ్యాగ్స్ తదితర సామగ్రి సమకూర్చుకునేందుకు అధికారులు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని, సరుకుల క్వాలిటీ విషయంలో రాజీపడొద్దని సిఎం రేవంత్ రెడ్డి ఆదేశించారని, ఆ మేరకు అధికారులు తగు ప్రతిపాదనలు సిద్ధం చేసుకోవాలని సిఎస్ రామకృష్ణారావు సూచించారు. ఈ సమావేశంలో ఎస్సీ డెవలప్‌మెంట్ ముఖ్యకార్యదర్శి ఎన్ శ్రీధర్, సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ విద్యాసంస్థల కార్యదర్శి ఎ వర్షిణి, సెర్ప్ సీఈఓ దివ్య, బీసీ వెల్ఫేర్ సెక్రటరీ ఈ శ్రీధర్ పాల్గొన్నారు.

## పేదల జీవితాలతో ఎందుకీ చెలగాటమా!?

వేదికగా ప్రశ్నించారు. రోజువారీ కూలి పనులు చేసుకుని జీవించే నిరుపేద ప్రజల ఇండ్లతో పాటు వారి జీవనోపాధిని నాశనం చేయడానికి నిరంతర ప్రయత్నం చేయడానికి కారణం ఏంటి ? వరంగల్‌లో కూల్చివేతలు ఎందుకు జరుగుతున్నాయని రాహుల్‌ను కేటీఆర్ ప్రశ్నించారు. ఈరోజు (మే 14న) మిస్ వరల్డ్ పోటీదారులు సందర్శించే మార్గాన్ని 'అందం'గా చేయడానికి అని ప్రజలకు చెబుతున్నారు. అలాంటి చర్యలు చేస్తున్న మీ కాంగ్రెస్ నేతలు మీది ప్రజా పాలన అని, ప్రజా ప్రభుత్వం అని చెప్పుకోవడానికి సిగ్గుపడాలంటూ ఘాటుగా స్పందించారు. రాజభవనాలలో విలాసవంతమైన విందులు, మరోవైపు 200 కోట్ల రూపాయలకు పైగా ప్రజా ధనాన్ని వృథా ఖర్చు చేశారు. బుల్డోజర్లతో పేదల ఇండ్లు కూల్చివేస్తున్నారు. పేదల జీవితాలను బుల్డోజర్ల కింద ఎందుకు నలిపేయాల్సి వచ్చింది?. మీ సిగ్గులేని కాంగ్రెస్ ప్రభుత్వం మేం అడుగుతున్న ప్రశ్నలకు సమాధానాలు చెప్పాలని కేటీఆర్ డిమాండ్ చేశారు. కేటీఆర్ షేర్ చేసిన వీడియోలో ఏముందంటే.. రోడ్డు పక్కన ఉన్న పేదల గుడిసెలు, వారి చిన్న చిన్న షాపులను సిబ్బంది తొలగిస్తున్నారు. మిస్ వరల్డ్ కాంపిటీషన్ లో పాల్గొనే అందెగత్తెలు నేడు వరంగల్ జిల్లాకు రానున్నారు. ఉమ్మడి వరంగల్ జిల్లాలోని వెయ్యి స్తంభాల గుడి, రామప్ప టెంపుల్ లాంటి ప్రముఖ కట్టడాలను వారు సందర్శించనున్నారు. దాంతో తమ లాంటి పేదలకు నష్టం కలిగించడం ఎంతవరకు సమంజసం అని ప్రశ్నిస్తున్నారు. వారెవరో విదేశాల నుంచి అందగత్తెలు వస్తే మాకు అన్యాయం ఎందుకు చేస్తున్నారు. మా పొట్ట ఎందుకు కొడుతున్నారు. కాంగ్రెస్ కు ఓట్లు వేసింది మేమా, లేక మిస్ వరల్డ్ అందెగత్తెలు వచ్చి ఓట్లు వేశారా అని కొందరు పేదలు రాష్ట్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించారు.

## లక్డీకపూల్‌లో మాజీ సీఎం రోశయ్య కాంస్య విగ్రహం!

జారీ చేశారు. అర్హులైన కాంట్రాక్టర్ల నుంచి బిడ్‌లను ఆహ్వానిస్తున్నారు.జూలై 4వ తేదీన కొణిజేటి రోశయ్య జయంతి సందర్భంగా ఈ విగ్రహాన్ని ఆవిష్కరించాలని జీహెచ్ఎంసీ భావిస్తోంది. ఈ దిశగా ఏర్పాట్లు ముమ్మరం చేసేందుకు అధికారులు కసరత్తు చేస్తున్నారు. టెండర్ ప్రక్రియ పూర్తయిన వెంటనే విగ్రహ నిర్మాణ పనులు ప్రారంభం కానున్నాయి. కొణిజేటి రోశయ్య ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో సుదీర్ఘకాలం పాటు ఆర్థిక మంత్రిగా, ముఖ్యమంత్రిగా, ఆ తర్వాత తమిళనాడు గవర్నర్‌గా కూడా విశేష సేవలు అందించారు. ఆయన రాజకీయ అనుభవం, పరిపాలనా దక్షత తెలుగు ప్రజల మనసుల్లో చిరస్థాయిగా నిలిచిపోయాయి.

## లీగల్ పోస్టులను మహిళలకు ఎందుకు ఇవ్వడం లేదు?

తీసుకోలేదు. దీనితో వాళ్లిద్దరూ సుప్రీంకోర్టును ఆశ్రయించారు. పురుష అభ్యర్థులకన్నా తమకు మెరిట్ ఎక్కువగా ఉన్నా, మహిళల కోటాల్లో ఖాళీలు లేవంటూ తమను ఎంపిక చేయలేదని ఆవేదన వ్యక్తం చేశారు. అయితే మొత్తం 6 పోస్టులు మాత్రమే ఉన్నాయని, అందులో మహిళలకు 3 పోస్టులు మాత్రమే కేటాయించామని, అందుకే మెరిట్ ఉన్నప్పటికీ తమను ఎంపిక చేయలేదని ఉన్నతాధికారులు చెప్పారని వారిద్దరూ అన్నారు.వీరి పిటిషన్‌పై జస్టిస్ దీపాంకర్ దత్తా, జస్టిస్? మన్మోహన్?లతో కూడిన ద్విసభ్య ధర్మాసనం కీలక వ్యాఖ్యలు చేసింది. "భారత వాయుసేనలో మహిళలు రఫేల్ యుద్ధ విమానాలను నడిపేందుకు అనుమతి ఉన్నప్పుడు, ఇండియన్? ఆర్మీలోని లీగల్ బ్రాంచీల్లో పురుషుల కంటే మహిళలను ఎక్కువ సంఖ్యలో విధుల్లోకి తీసుకోవడంలో కష్టం ఏముంది? స్త్రీ-పురుష భేదంతో సంబంధం లేకుండా అవి తటస్థ పోస్టులను కేంద్రం చెబుతోంది. అలాంటప్పుడు మెరిట్ సాధించిన మహిళలకు ఎందుకు పోస్టులను కేటాయించడం లేదు? స్త్రీ-పురుష సమానత్వం అంటే మహిళలకు, పురుషులకు సమాన అవకాశాలు కల్పించడం కాదు. అబ్బాయిలైనా, అమ్మాయిలైనా అర్హత ఉంటే అవకాశం ఇవ్వడమే" అని సుప్రీంకోర్ట్ వ్యాఖ్యానించింది. అనంతరం దీనిపై తీర్పును రిజర్వ్ చేసింది.



# నేటినుండి కాళేశ్వరం సరస్వతి పుష్కరాలు

**కాళేశ్వరం, మే14 ( ఆకాంక్ష):** జయశంకర్ భూపాలపల్లి కాళేశ్వరంలో నేటి నుంచి ఈ నెల 26వ తేదీ వరకు సరస్వతి నది పుష్కరాలు జరగనున్నాయి. 12 ఏళ్లకోసారి నిర్వహించే ఈ పుష్కరాలు ఈ ఏడాది నేటి నుంచి ప్రారంభం కానున్నాయి. ఈ పుష్కరాలకు తెలంగాణతో పాటు ఏపీ, ఛత్తీస్‌గఢ్, మహారాష్ట్ర, కర్ణాటక నుంచి కూడా ఆ భక్తులు అధిక సంఖ్యలో తరలివస్తారు..ప్రధానంగా ఈ కాలేశ్వరం వద్ద త్రివేణి సంగమం సరస్వతి నది అంతర్వాహినిగా ప్రవహిస్తుందని నమ్ముతారు. దక్షిణ భారతదేశంలో సరస్వతి పుష్కరాలు జరిగే ఏకైక పుణ్యక్షేత్రం కాళేశ్వరం కూడా కావడం అత్యంత విశేషం సంతరించుకున్నది. ఇక ఈ ఏడాది 2025 తెలంగాణలోని కాళేశ్వరం సరస్వతి పుష్కరాలు మే 15వ తేదీ నుంచి 26వ తేదీ వరకు అంటే 12 రోజుల పాటు అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నారు. ప్రధానంగా ఈ పుష్కరాలు గోదావరి, ప్రాణహిత, సరస్వతి నదుల సంఘమం అయిన కాళేశ్వరం వద్ద జరుగుతుంది. ఇప్పటికే తెలంగాణ ప్రభుత్వం ఈ పుష్కరాలకు సంబంధించిన అన్ని ఏర్పాట్లు పూర్తి చేసింది. భక్తులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా మౌలిక సదుపాయాలు కల్పిస్తోంది. డ్రైనేజీ వ్యవస్థ, రోడ్డు విస్తరణ అన్ని సౌకర్యాలు చేపట్టింది. ప్రధానంగా ఈ పుష్కరాలకు తెలంగాణ ప్రభుత్వం రూ.25 కోట్లు మంజూరు చేసింది.ఇక్కడ భక్తులు పుష్కర సమయంలో ప్రత్యేక పూజలు అమ్మవారికి నిర్వహిస్తారు. పుణ్యస్నానాలు చేసి హెూమం వంటివి నిర్వహిస్తారు. సరస్వతి నదిలో స్నానం చేయటం వల్ల పాపములు నశించిపోతాయని నేను విశ్వసిస్తారు. ఈ నేపథ్యంలో ఎక్కువ శాతం మంది భక్తులు దేశం నలుమూలల నుంచి కూడా వచ్చే అవకాశం ఉంది. ప్రధానంగా దక్షిణ భారతదేశంలో సరస్వతి పుష్కరం ఇది ఒకటే కాబట్టి అత్యంత ప్రాధాన్యత సంతరించుకుంది. పుష్కరాల కోసం పోలీసుల పటిష్ట భద్రత ఏర్పాట్లు చేసారు..మొత్తం 3 షిఫ్టుల్లో సుమారు 3500 మంది పోలీసుల విధులు నిర్వహిస్తారుపుష్కరాలకు వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా ఏర్పాట్లు చేయాలని తెలంగాణ ప్రభుత్వం ఇప్పటికే అధికారులకు ఆదేశాలు జారీ చేసింది. జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాళేశ్వరంలో మే 15 నుంచి మే 26 వరకు సరస్వతి పుష్కరాలు జరుగనున్నాయి. మే 15 ఉదయం 5 గంటల 44 నిముషాలకు సరస్వతీ పుష్కరాలను శ్రీ గురుమదనానంద సరస్వతి పీఠాధిపతి శ్రీశ్రీశ్రీ మాధవానంద సరస్వతి స్వామి ఘనంగా ప్రారంభిస్తారు. ఇదే రోజు సాయంత్రం ప్రత్యేక హెలికాప్టర్ ద్వారా కాళేశ్వరం చేరుకుంటారు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి. పుష్కరస్నానం ఆచరించిన తర్వాత కాళేశ్వరం ఆలయాన్ని దర్శించుకుంటారు. ఈ సందర్భంగా సరస్వతీ మాత విగ్రహావిష్కరణ, గోదావరి హారతి కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రారంభించనున్నారు. సరస్వతి పుష్కరాలకు వెళ్లే భక్తుల సౌకర్యార్థం హైదరాబాద్ నుంచి కాళేశ్వరానికి ప్రత్యేక బస్సులను ఏర్పాటు చేయాలనియాజమాన్యం నిర్ణయించింది. ఉప్పల్, కూకట్ పల్లి, జీడిమెట్ల, మేడ్చల్ సహా నగరంలో పలు ప్రాంతాల నుంచి ప్రత్యేక బస్సులు అందుబాటులో ఉంటాయి. 40 మంది కలిసి పుష్కరాలకు వెళ్లాలని అనుకుంటే వారికోం ప్రత్యేక బస్సులు పంపేలా ఏర్పాట్లు చేశామన్నారు.పన్నెండేళ్లకోసారి జరిగే పవిత్రమైన పుష్కరాల సందర్భంగా భక్తులకు ఎలాంటి అసౌకర్టం కలగకుండా సురక్షితంగా వారంతా పుష్కర స్నానం ఆచరించేలా టీజీఎస్ఆర్టీసీ అన్ని ఏర్పాట్లను పూర్తిచేసింది. గ్రేటర్ హైదరాబాద్ జోన్ టీజీఎస్ ఆర్టీసీ యాజమాన్యం ఈ నెల 14 బుధవారం నుంచి 24వరకు ప్రత్యేక బస్సులను నడపనుందిభక్తుల రద్దీకి అనుగుణంగా ఈ బస్సులు ప్రధాన పుష్కర ఘాట్లకు అందుబాటులో ఉండేలా ప్రణాళిక రూపొందించారుగ్రేటర్ హైదరాబాద్ జోన్ పరిధిలోని వివిధ ప్రాంతాలైన జేబీఎస్, ఎంజీబీఎస్, ఉప్పల్, కూకట్ పల్లి, జీడిమెట్ల, మేడ్చల్ నుంచి మెట్రో డీలక్స్ బస్సులు నడుపనున్నారు. వివిధ ప్రాంతాల్లో ప్రత్యేకంగా.. ఒకే కాలనీలో 40 మంది ప్రయాణికులు ఉంటే ఆ కాలనీకే బస్సు పంపించే ఏర్పాట్లు చేశారు తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ అధికారులు. ఇలాంటి ప్రత్యేక బస్సుల కోసం 9676671533, 9959226154, 9959226160 నంబర్లు సంప్రదించండి.తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా పలు ప్రాంతాల నుంచి 790 ప్రత్యేక %=జ% బస్సులు ఈ పుష్కరాలను వెళ్లనున్నాయి.

# పేకమేడల్లా కూలుతున్న ప్రాజెక్టులు



విషయంలో ఇంజినీర్లు ఎవరి ఒత్తిళ్లకు లొంగవద్దని సీఎం రేవంత్‌రెడ్డి సూచించారు. ప్రాజెక్టుల విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఈ రాష్ట్రానికి ఎప్పుడూ ప్రాధాన్యత ఇచ్చింది. స్వాతంత్య్రం వచ్చిన తొలి నాళ్లలోనే ఏపీలో భారీ ప్రాజెక్టులకు నెహ్రూ శంకుస్థాపన చేశారు. నెహ్రూ శంకుస్థాపన చేసిన నాగార్జునసాగర్, శ్రీశైలంతోనే మనకు నీళ్లు అందుతున్నాయి. కాంగ్రెస్ ప్రభుత్వం 50, 60 ఏళ్ల క్రితం నిర్మించిన ప్రాజెక్టులే ఈనాటికి మనకు నీళ్లు ఇస్తున్నాయి. నాగార్జున సాగర్, శ్రీరామ్‌సాగర్ ఎన్నో వరదలు, ఉపద్రవాలను తట్టు-కుని నిలబడ్డాయి. రూ.లక్ష కోట్లు ఖర్చు పెట్టిన కాళేశ్వరం మాత్రం మూడేళ్లలోనే కూలింది. కట్టిన మూడేళ్లలోనే కూలిన ప్రాజెక్టు ప్రపంచంలో మరెక్కడా లేదు. రూ.లక్ష కోట్లతో కట్టిన కాళేశ్వరంతో అదనంగా వెయ్యి ఎకరాలకు కూడా నీరు అందలేదు. కనీసం మట్టి పరీక్షలు కూడా చేయకుండా ప్రాజెక్టు నిర్మించిన ఘనత మాజీ సీఎం కేసీఆర్‌దని సీఎం రేవంత్‌రెడ్డి విమర్శించారు. ఎస్ఎల్‌బీసీ, సీతారామ, దేవాదుల, నెట్టెంపాడు, సమ్మక్క సారక్క ప్రాజెక్టులను మొదటి ప్రాధాన్యతగా తీసుకుని పూర్తి చేస్తామన్నారు. గ్రూప్-1 నియామకాలు అడ్డుకోవడం వెనుక ఉన్న రాజకీయ నాయకులు ఎవరో ప్రజలకు తెలుసన్నారు. త్వరలోనే గ్రూప్స్ నియామకాలు పూర్తి చేస్తామన్నారు. కార్యక్రమంలో మంత్రులు ఉత్తమ్ కుమార్‌రెడ్డి, పొన్నం ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

# 21రోజుల్లో 31మంది మావోయిస్టులు మృతి

విరమించుకున్నాం. ఈ భారీ ఆపరేషన్?లో మొత్తం 21 ఎన్?కౌంటర్లు జరిగాయి. 16మంది మహిళ కేడర్స్?తో సహా 31మంది మావోయిస్టులు మరణించారు. వారి నుంచి %యా=, ×చీూాూ%, ఇతర ఆటోమేటిక్, సెమీ ఆటోమేటిక్ సహా 35 ఆయుధాలను స్వాధీనం చేసుకున్నాం' అని ఛత్తీస్?గఢ్ డీజీపీ అరుణ్ దేవ్?గౌతమ్ తెలిపారు.ఇక మృతుల్లో 28మందిని గుర్తించినట్లు సీఆర్?పీఎఫ్ డీజీ జ్ఞానేంద్ర ప్రతాప్ సింగ్ పేర్కొన్నారు. వారిలో రూ. 1.75 కోట్ల రివార్డ ఉన్న మావోయిస్టు కూడా చనిపోయినట్లు తెలిపారు. ' కర్రెగుట్టలో 214 బంగర్లు గుర్తించి ధ్వంసం చేశాం. 450 ఐఈడీలు, 818 బారెల్ గ్రెనేడ్ లాంచర్ల షెల్స్, 899 కార్డ్?టెక్స్ డిటోనేటర్లు, భారీ మొత్తం పేలుడు పదార్ధలను స్వాధీనం చేసుకున్నాం. అంతేకాకుండా దాదాపు 12,000 కిలోల ఆహార పదార్థాలను కూడా స్వాధీనం చేసుకున్నాం. దేశంలోని 6 జిల్లాలు నక్సల్స్ ప్రభావిత ప్రాంతాలుగా ఉన్నాయి. అందులో ఛత్తీస్‌గఢ్‌లో నాలుగు, మహారాష్ట్ర, ఝూర?ండ్?లో ఒక్కొక్కటి ఉన్నాయి. ఛత్తీస్‌గఢ్‌లో సుక్మా, బీజాపూర్, నారాయణపూర్, కాంకేర్ జిల్లాలు నక్సల్స్ ప్రభావిత జిల్లాలు. 2026 మార్చి 31 నాటికి నక్సలిజం పూర్తిగా అంతమవుతుంది. నక్సలిజాన్ని ఎలాగైనా నిర్మూలించాలి. ఇదే మా ప్రతిజ్ఞ. ఇక ఈ ప్రాంతంలో మా కదలికను తిరిగి ప్రారంభించడానికి ప్రయత్నిస్తున్నాం. పూర్వం, ప్రజలు ఆలయంలో పూజలు చేయడానికి ఇక్కడికి వచ్చేవారు. ఇక్కడ నక్సలైట్ శిబిరాలు ఏర్పాటు చేసినప్పటి నుంచి ఈ కార్యకలాపాలు ఆగిపోయాయి. మేం దాన్ని మళ్లీ ప్రారంభించేందుకు ప్రయత్నిస్తున్నాం' అని డీజీపీ తెలిపారు.





# ఘనంగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ "బీర్ల శంకర్" జన్మదిన వేడుకలు

**శుభాకాంక్షలు తెలిపిన పార్టీ శ్రేణులు నాయకులు,అభిమానులు**



**మేడిపల్లి, ఆకాంక్ష:** కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు బీర్ల శంకర్ జన్మదిన వేడుకలు పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ లోని అయన నివాసంలో పార్టీ శ్రేణులు,నాయకుల మధ్య ఘనంగా జరిగాయి.ఈ వేడుకలకు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు బాల్ద వెంకటేష్ ఆధ్వర్యంలో పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున పాల్గొని పుష్పగుచ్చం అందజేసి,శాలువాతో ఘనంగా సన్మానించి నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో రాజకీయంగా మరింత ఉన్నత సాధించాలని వారు ఆకాంక్షిస్తూ కేక్ కట్ చేసి బిర్లా శంకర్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు,పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

# 10 తులాల బంగారం బ్యాగు మిస్సింగ్ ను చేదించిన మేడిపల్లి పోలీసులు



**మేడిపల్లి, ఆకాంక్ష:** పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ లో ఒక మహిళ భర్తతో తన స్కూటీ పైన బుధవారం సుమారు ఉదయం 10 గంటలకు వెళ్తున్న సమయంలో పంచవటి కాలనీ దగ్గరికి రాగానే తన బైక్ పై నుండి వారి యొక్క బాగ్ క్రింద పడిపోయినది కొద్దీ దూరం వెళ్ళాక బ్యాగ్ చూసుకునే సరికి బ్యాగ్ కనిపించలేదు,అట్టి బ్యాగ్ లో బట్టలతో పాటు గా 10 తులాల బంగారు ఆభరణాలు ఉన్నాయని బాధితులు వెంటనే మేడిపల్లి పోలీస్ స్టేషన్ లో పిర్యాదు చేయగా పోలీస్ వారు సీసీటీవీ కెమెరాల ద్వారా చూడగా ఒక ప్యాసెంజర్ ఆటో అతను ఆ బ్యాగు తీసుకున్నట్లు గుర్తించి అనంతరం ఆ బ్యాగును తిరిగి మేడిపల్లి పోలీసులు బాధితురాలికి అందించారు. అనంతరం ఆ మహిళ మేడిపల్లి పోలీసులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# 30 సంవత్సరాల నుండి ఉన్న రోడ్డు కబ్జా!

**సాయి నగర్ వాసులకు న్యాయం చేయండి..**

**మున్సిపల్ కమిషనర్ కి వినతి పత్రం అందజేసిన కాంగ్రెస్ నాయకులు**





**మేడ్చల్, ఆకాంక్ష:** పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని ఒకటో వార్డు సాయి నగర్ కాలనీలో గత 30 సంవత్సరాల నుండి రోడ్డు ఉంది ఆ రోడ్డు కబ్జాకు గురైతుందని తెలిసి ఆ ప్రాంతానికి పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ ఒకటో వార్డు కంటెస్టెడ్ కార్పొరేటర్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఎండి మజార్,శ్రీలత బద్రు నాయక్,బర్ల నాగరాజు తదితరులు ఆ రోడ్డులో మున్సిపల్ కార్పొరేషన్ అధికారులు వేసిన డ్రైనేజీ పైపులైను,కరెంటు లైన్, వాటర్ లైన్ ఉందని నిత్యం ఆరడుగుల సుమారు 100 కుటుంబాలు ప్రయాణం కొనసాగిస్తారని ఈ రోడ్డును చూసి కాలనీలో అపార్ట్మెంట్లు నిర్మించారని రోడ్డు కబ్జా కు గురి కాకుండా అక్రమంగా రోడ్డుకు అడ్డం గా నిర్మించిన బేస్మెంట్ మరియు కాంపౌండ్ వాల్ తొలగించి ఇచ్చిన పర్మిషన్ క్యాన్సల్ చేసి కాలనీవాసుల రాకపోవులకు ఇబ్బంది లేకుండా చేసి సాయి నగర్ కాలనీవాసులకు న్యాయం చేయాలని పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ త్రిలేశ్వరరావు కి వినతి పత్రం అందజేశారు.

# శంషాబాద్ డివిజన్ నూతన ఏసిపిగా శ్రీకాంత్ గౌడ్

**ఏసిపిగా పదవి బాధ్యతలు స్వీకరిస్తున్న శ్రీకాంత్ గౌడ్**



**ఆకాంక్ష ,మే 14 (రాజేంద్రనగర్ ప్రతినిధి):** శంషాబాద్ డివిజన్ నూతన అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ (ఏసిపి)గా శ్రీకాంత్ గౌడ్ బుధవారం పదవి బాధ్యతలు చేపట్టారు. ఇక్కడ ఇప్పటివరకు ఏసీపీగా విధులు నిర్వహించిన కే. శ్రీనివాస్ రావు బదిలీపై వెళ్లారు. దీంతో ఆయన స్థానంలో శ్రీధర్ గౌడ్ నూతన ఏసిపిగా కే శ్రీనివాస్ రావు నుంచి బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా శంషాబాద్ రాజీవ్ గాంధీ ఇంటర్నేషనల్ ఎయిర్ పోర్ట్ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ బాలరాజ్ నూతన ఏసిపి శ్రీధర్ గౌడ్ కు ల బొక్కే ఇచ్చి ఘనంగా స్వాగతం పలికారు.



# పీర్జాదిగూడ కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలుగా "ఎన్ ఎన్ కే దుర్గ"

**రాష్ట్ర మహిళ అధ్యక్షురాలు సునీతారావు చేతుల మీదుగా నియామక పత్రం**

- పార్టీ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తా..
- కాంగ్రెస్ పార్టీ అధిష్టానానికి,రాష్ట్ర నాయకత్వానికి నా కృతజ్ఞతలు..
- పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు ఎన్ఎన్ కే దుర్గ



**మేడిపల్లి, ఆకాంక్ష:** పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలుగా ఎన్ ఎన్ కే దుర్గ నియమితులయ్యారు.తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలు సునీతా రావు మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు రాజనాల లక్ష్మి ల చేతుల మీదుగా పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలుగా ఎన్ ఎన్ కే దుర్గ నియామక పత్రాన్ని అందుకున్నారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధిష్టానం తనపై ఉంచిన నమ్మకాన్ని ఒమ్ము చేయకుండా పార్టీ అభివృద్ధి కోసం,ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రతి గడపకు అందే విధంగా నిరంతరం కృషి చేస్తానని,ఎన్ ఎన్ కే దుర్గ తెలిపారు.సుదీర్ఘకాలంగా కాంగ్రెస్ పార్టీకి చేసిన సేవలను గుర్తించి పీర్జాదిగూడ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలుగా నియమించిన కాంగ్రెస్ అధిష్టానానికి, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి,టిపిసిసి అధ్యక్షుడు మహేష్ గౌడ్,ఉపాధ్యక్షుడు తోటకూర వజ్రేష్ యాదవ్, మేడ్చల్ మాజీ శాసనసభ్యులు మలిపెద్ది సుధీర్ రెడ్డి, రాష్ట్ర మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు సునీతా రావు,ఉపాధ్యక్షురాలు నిర్మలారెడ్డి, మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సింగిరెడ్డి హర్షవర్ధన్ రెడ్డి,జిల్లా అధ్యక్షురాలు రాజనాల లక్ష్మి తదితరులకు ఎన్ ఎన్ కే దుర్గ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.



# పోలీస్ స్టేషన్ లోనే కుప్పకూలి ఆటో డ్రైవర్ మృతి



**ఆకాంక్ష ,మే 14 (రాజేంద్రనగర్ ప్రతినిధి):** ఓ కేసు విషయంలో పోలీస్ స్టేషన్లలో మాట్లాడేందుకు అని వచ్చిన ఆటో డ్రైవర్ పోలీసులు జరిపిన చర్చల అనంతరం కుప్పకూలి అక్కడే తుది శ్వాస విడిచాడు. ఈ సంఘటన రాజేంద్రనగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. ఈ ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలు రాజేంద్రనగర్ డివిజన్ ఏసిపి టి శ్రీనివాస్ కథనం ప్రకారం ఇలా ఉన్నాయి. బండ్లగూడ జాగిర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని దర్గా ఖలీజ్ ఖాన్ యందు అద్దె ఇంట్లో మమ్మద్ ఇర్ఫాన్(35) తన భార్య, ముగ్గురు పిల్లలతో నివాసం ఉంటున్నాడు. అయితే అతడికి ఇప్పటికే ఇద్దరు భార్యలతో కాపురం చేస్తుండగా మరో మహిళతో వివాహేతర సంబంధాన్ని కొనసాగిస్తున్నాడు. ఆ మహిళకు భర్త లేకపోవడంతో మహమ్మద్ ఇర్ఫాన్ మూడో వివాహం చేసుకునేందుకు సిద్ధపడ్డాడు. దీంతో ఈ విషయం తెలిసిన రెండో భార్య మమ్మద్ ఇర్ఫాన్ తో మంగళవారం రాత్రి ఘర్షణ పడింది. దీంతో ఇంటి యజమాని కలగజేసుకొని మీరు ఇక్కడ ఘర్షణ పడొద్దని ఏదైనా ఉంటే పోలీస్ స్టేషన్కు వెళ్ళమని చెప్పడంతో హెచ్చరించారు. దీంతో వారంతా పోలీస్ స్టేషన్ అదే రాత్రి వెళ్ళారు. పోలీసుల సమక్షంలో చర్చలు జరిపి మహమ్మద్ ఇర్ఫాన్ అతడి భార్య కలిసి ఉండాలని పోలీసులు సర్ది చెప్పి పంపించారు. మహామ్మద్ ఇర్ఫాన్ గేటు వద్దకు రాగానే వామిటింగ్ చేస్తూ ఒకేసారిగా కుప్పకూలాడు. దీంతో వెంటనే మహమ్మద్ ఇర్ఫాన్ ను కుటుంబ సభ్యులు అత్తాపూర్ లోని ఓ ప్రైవేట్ హాస్పిటల్ కి తరలించారు. కానీ అక్కడి డాక్టర్లు అతడిని ఉస్మానియాకు తీసుకెళ్లాలని చెప్పడంతో ఉస్మానియా ఆసుపత్రికి వెళ్లారు అక్కడి డాక్టర్లు పరీక్షించి అప్పటికే అతడు మృతి చెందినట్లు ధృవీకరించారు. అయితే మృతుడు సోదరుడు మహామ్మద్ సాదిక్ మాత్రం తన సోదరుడిని పోలీసులే చావబాది హత్య చేశారని తమకు న్యాయం చేయాలని అంటున్నారు. పోలీసులు మాత్రం మృతుడికి హార్ట్ ఎటాక్ వచ్చి చనిపోయి ఉండవచ్చని అంటున్నారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.



# భూభారతి రెవెన్యూ సదస్సుల్లో ఉచితంగా దరఖాస్తులు సమర్పించుకోవవచ్చు.



**వికారాబాద్, మే 14 ( ఆకాంక్ష)** రెవెన్యూ గ్రామసభల ద్వారా ఆర్జీలను స్వీకరించి నూతన చట్టం ప్రకారం భూ సమస్యలు పరిష్కారానికి చర్యలు తీసుకుంటున్నట్లు జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ అన్నారు. బుధవారం ధరూర్ మండలంలోని కేరెల్లి, కుకింద గ్రామంలో ఏర్పాటు చేసిన భూ భారతి రైతు సదస్సులల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా రైతుల నుండి స్వీకరించిన దరఖాస్తులను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, భూ సమస్యలను పరిష్కరించేందుకు ప్రభుత్వం రెవెన్యూ సదస్సులను నిర్వహిస్తున్నట్లు, ప్రజలు ఈ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా భూభారతి చట్టం అమలులో భూ సమస్యల పరిష్కారానికి రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. జిల్లా నుండి దరూర్ మండలాన్ని పైలట్ ప్రాజెక్టుగా ఎంపిక చేసిన నేపథ్యంలో, భూ సమస్యలు ఉన్నవారు రెవెన్యూ సదస్సులో పాల్గొనాలని, దరఖాస్తులు స్వీకరించి నూతన చట్టం ప్రభుత్వ ఆదేశాల ప్రకారం భూ సమస్యలు పరిష్కారానికి చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు, గతంలో ప్రజలు తహసీల్దార్, ఆర్డీఓ, కలెక్టర్ కార్యాలయాలకు వెళ్లాల్సి వచ్చేదని, కానీ ఇప్పుడు అధికారులు స్వయంగా గ్రామాలకు వచ్చి ప్రజల నుండి దరఖాస్తులను స్వీకరిస్తున్నారని అన్నారు. భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపాలనే ప్రభుత్వ సంకల్పం నెరవేరేలా రెవెన్యూ అధికారులు, సిబ్బంది అందరూ అంకిత భావంతో విధులు నిర్వర్తించాలని కలెక్టర్ హితవు పలికారు. అనంతరం ధరూర్ మండలంలోని ఆవుసు పల్లి గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను పరిశీలించారు...ఈ కార్యక్రమం లో జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్, ఆర్డిఓ వాసు చంద్ర, తహసీల్దార్ లు దీపక్, శ్రీనివాస్, సజీదా బేగం, నెమత్ అలీ, వెంకటేశ్వరి, సంధ్య, రైతులు, సంబంధిత అధికారులు ఎన్సిడబ్ల్యూ సి లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు



# సర్టిఫికెట్స్ పేరుతో అదనపు వసూళ్లకు పాల్పడే పాఠశాలలపై చర్యలు తప్పవు..

**రామగుండం మండల విద్యాధికారి గడ్డం చంద్రయ్య**



**గోదావరిఖని(ఆకాంక్ష న్యూస్) :** పదవ తరగతి పూర్తి చేసుకొని పై చదువులకు వెళ్లే విద్యార్థులకు స్టడీ,బదిలీ,ఎస్ఎస్సి ఒరిజినల్ సర్టిఫికెట్స్ ఇచ్చే క్రమంలో ప్రైవేట్ పాఠశాల యాజమాన్యాలు అదనపు వసూళ్ల పేరుతో దోపిడీకి పాల్పడితే కఠిన చర్యలు తప్పవని రామగుండం మండల విద్యాధికారి గడ్డం చంద్రయ్య ఒక ప్రకటనలో హెచ్చరించారు.ఫెయిర్ వెల్,ఫ్రెషర్స్ పార్టీల పేరుతో ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలు అక్రమ వసూళ్లు చేస్తున్నట్లు పత్రికలలో రావడం జరిగిందన్నారు.ఉత్తీర్ణులైన విద్యార్థులకు సర్టిఫికెట్స్ ఇచ్చే బాధ్యత యాజమాన్యాలకు ఉందని సర్టిఫికెట్స్ ఇచ్చే క్రమంలో ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలు అదనంగా డబ్బులు ఇవ్వమని తల్లిదండ్రులపై ఒత్తిడి చేసిన, ఫిర్యాదులు వచ్చిన సదరు పాఠశాలలపై కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు. విద్యార్థుల తల్లిదండ్రులు ఈ విషయంలో మిమ్ములను అదనపు డబ్బులు అడిగినా లేదంటే డబ్బులు ఇస్తేనే సర్టిఫికెట్ ఇస్తామని ఒత్తిడి చేసిన విద్యాశాఖ దృష్టికి తీసుక రావాలని సూచించారు.ఇలాంటి సంఘటనలు మా దృష్టికి వస్తే అట్టి పాఠశాలల గుర్తింపును రద్దు చేయడంతో పాటు చర్యలు తీసుకుంటామని మండల విద్యాధికారి గడ్డం చంద్రయ్య బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

# ఉప్పల్ లో విషాద సంఘటన..ఇద్దరు మైనర్ బాలురు మిస్సింగ్..

**పిల్లర్ గుంతలో ఓ బాలుడి మృత దేహం లభ్యం...**



**హైదరాబాద్(ఆకాంక్ష న్యూస్) :** సిటీలోని ఉప్పల్ లో విషాద సంఘటన చోటు చేసుకుంది. మంగళవారం ఉప్పల్ పరిధిలోని భాగాయత్‌లో ఇద్దరు మైనర్ బాలురు మిస్సింగ్ అయ్యారు. అయితే బుధవారం మిస్సింగ్ అయిన ఇద్దరిలో ఓ బాలుడు పిల్లర్ గుంతలో పడి మృతి చెందడం స్థానికంగా విషాదాన్ని నింపింది. పిల్లర్ గుంతలో బాలుడి మృతదేహం గుర్తించిన స్థానికులు వెంటనే పోలీసులకు సమాచారం అందించారు. ఘటనాస్థలానికి చేరుకున్న పోలీసులు బాలుడి మృతదేహాన్ని బయటకు తీసి పోస్ట్ మార్టం కోసం ఆస్పత్రికి తరలించారు.వివరాల్లోకి వెళితే.. ఉప్పల్ భాగాయత్ ప్రాంతంలో జోగులాంబ గద్వాల జిల్లాకు చెందిన సుజాత, వెంకటేష్ దంపతులు తమ ఇద్దరు కుమారులు అర్జున్ (8), మణికంఠ(15), ఒక కూతురుతో కలిసి నివాసం ఉంటున్నారు. నిన్న ఇద్దరు కుమారులు కనిపించకుండా పోవడంతో పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఇంతలోనే భాగాయత్‌లో కుల సంఘాల భవన నిర్మాణం కోసం తీసిన పిల్లర్ గుంతలో బుధవారం అర్జున్ మృతదేహం లభ్యమైంది. దీంతో మరో కుమారుడు మణికంఠ కొరకు ఉప్పల్ పోలీసులు, డీఆర్ఎఫ్, అగ్నిమాపక సిబ్బంది గాలింపు చర్యలు చేపట్టారు. ఈత కోసం వెళ్లారా? లేదా ఎవరైన చంపి పిల్లర్ గుంతలో పడేశా? అనే కోణంలో పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. ఈ సంఘటనకు సంబంధించిన పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

# ఒక గొప్ప నిర్ణయం ఇద్దరి చూపును ఇస్తుంది

## మాజీ జడ్పీటీసీ గంట వెంకటరమణ రెడ్డి



**రామగిరి(ఆకాంక్ష న్యూస్) :** సెంటినరికాలనీలో నివాసం ఉంటున్న వేముల జయలక్ష్మి రవిశంకర్ల కుమారుడు వసంత కుమార్ మరణించగా పుట్టెడు దుఃఖంలో ఉన్న కుటుంబ సభ్యులంతా కలిసి తీసుకొన్న ఒక గొప్ప నిర్ణయం ఆదర్శంగా నిలిచింది. తమ కుమారుడు వసంత కుమార్ కళ్ళు దానం చేయాలనే ఆలోచన వచ్చిన వెంటనే లయన్స్ క్లబ్ డైరెక్టర్, మాజీ జడ్పీటీసీ గంట వెంకటరమణ రెడ్డి తెలుపక సదాశయ ఫౌండేషన్ జాతీయ ప్రధాన కార్యదర్శి లింగమూర్తి సహకారంతో టెక్నీషియన్ పిలిపించి కళ్ళను సేకరించి ఇద్దరు అంధులకు చూపునివ్వడానికి కారణమయ్యారని, సదాశయ ఫౌండేషన్, లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో నేత్రదాన సంస్కరణ సభ ఏర్పాటు చేసి సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. అలాగే నేత్ర దానం గురించి అవగాహన కల్పిస్తూ, కుటుంబ సభ్యులకుప్రశంస పత్రంతో పాటు జ్ఞాపికను మాజీ జడ్పీటీసీ గంట వెంకటరమణ రెడ్డి, సదాశయ ఫౌండేషన్ సభ్యులు నూక రమేష్ , సమ్మయ్య అందజేశారు. ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు,బంధువులు మరియు స్థానిక ప్రజలు పాల్గొన్నారు

# దాదాపు 6 వేల మందిపై పడనున్న లేఆఫ్స్ ప్రభావం




**న్యూఢిల్లీ(ఆకాంక్ష న్యూస్) :** ప్రముఖ టెక్ దిగ్గజం మైక్రోసాఫ్ట్ ఉద్యోగులకు షాక్ ఇచ్చింది. వేలాది మందిని తొలగించేందుకు సిద్ధమైంది. ప్రపంచవ్యాప్తంగా తమ సిబ్బందిలో మూడు శాతం మందిని తొలగిస్తున్నట్లు ప్రకటించింది. సంస్థ నిర్ణయంతో దాదాపు 6 వేల మందిపై లేఆఫ్స్ ప్రభావం పడనున్నట్లు తెలుస్తోంది. 2023లో 10 వేలమందికి ఉద్వాసన పలికిన అనంతరం ఇదే రెండో అతిపెద్ద తొలగింపు కానుంది.గతేడాది జూన్ నాటికి ఆ సంస్థలో 2.28 లక్షల మంది సిబ్బంది ఉన్నారు. మైక్రోసాఫ్ట్ తాజా నిర్ణయంతో మధ్యస్థ స్థాయి మేనేజ్‌మెంట్ ఉద్యోగులపై అధిక ప్రభావం పడనుందని అంచనా. ఈ ఏడాది ప్రారంభంలో కూడా పనితీరు ఆధారంగా పలువురు ఉద్యోగులను సంస్థ తొలగించిన విషయం తెలిసిందే. తాజా లేఆఫ్‌లకు ఉద్యోగుల పనితీరుకు సంబంధం లేదని సంస్థ స్పష్టం చేసింది.

# మెగాజాబ్ మేళా నిరుద్యోగ యువతకు చక్కని అవకాశం



**రామగిరి(ఆకాంక్ష న్యూస్) :** మెగా జాబ్ మేళా నిరుద్యోగ యువతీ యువకులకు చక్కని అవకాశమని రామగుండం-3 ఏరియా జనరల్ మేనేజర్ నరేంద్ర సుధాకరరావు అన్నారు. బుధవారం జి.యం. కార్యాలయం నందు వివిధ గనులు, విభాగాధిపతులతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ పెద్దపల్లి, మంచిర్యాల జిల్లాల నిరుద్యోగ యువతీ, యువకుల కోసం సింగరేణి సంస్థ రామగుండం-1, 2, 3 ఏరియాల ఆధ్వర్యంలో మెగా జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ మెగా జాబ్ మేళాను గోదావరిఖని పట్టణంలోని జవహర్ లాల్ నెహ్రూ స్టేడియంలో తేది 18 వ తేదీన ఆదివారం ఉదయం 8 గంటల నుండి నిర్వహించనున్నట్లు తెలిపారు. 18 సంవత్సరాల నుండి 30 సంవత్సరాల లోపు గల, 7 వ తరగతి నుండి పోస్ట్ గ్రాడ్యుయేట్ విద్యార్హతలు కలిగిన అభ్యర్థులు అర్హులని, ఆసక్తి గల నిరుద్యోగ యువతీ యువకులు ఆన్ లైన్లో లేదా ఆఫ్ లైన్లో రిజిస్ట్రేషన్ చేసుకోవాలని తెలిపారు. ఈ మెగా జాబ్ మేళాలో సుమారు వందకు పైగా కంపెనీలు పాల్గొని సుమారుగా మూడు వేలకు పైగా ఉద్యోగాలు కల్పించనున్నట్లు తెలియజేశారు. తదుపరి రామగుండం-3 ఏరియాలో ఈ వారంలో ప్రారంభించనున్న స్కిల్ డెవలప్మెంట్ ట్రైనింగ్ సెంటర్ ఏర్పాట్లపై సమీక్ష నిర్వహించి తగిన ఏర్పాట్లు త్వరిత గతిన పూర్తి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏరియా ఇంజనీర్ వై.వి.శేఖరబాబు, ఫైనాన్స్ ఏజియం పి.శ్రీనివాసులు, ఇంచార్జ్ ఎస్వోటుజియం బి.వి.సత్య నారాయణ, ప్రాజెక్ట్ ఆఫీసర్ జె.రాజశేఖర్, విభాగాధిపతులు కె.చంద్రశేఖర్, పి.రాజారెడ్డి, బి.సుదర్శనం, బి.రాజేంద్ర కుమార్, నాగేశ్వరరావు, సుధాకర్, కళ్యాణ్, సుజిత్, షబ్బీరుద్దీన్, ఆర్.రాజేశ్వరి, గుర్రం శ్రీహరి, శ్యామల, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పథకాలే వృద్ధులకు ఊతకర్ర

## వృద్ధులను ఆదుకోవాలని ముడుంబై జయమోహనా చార్య, పులుగం చక్రపాణి విజ్ఞప్తి

- సర్కారుకు గుట్టమండల టాస్కా విజ్ఞప్తి
- జంగంపల్లి, రాళ్ళజనగాం లలో ఫ్లెక్సీ పోస్టర్ల ఆవిష్కరణ..



**యాదగిరిగుట్ట(ఆకాంక్ష న్యూస్) :** కుటుంబ సభ్యుల తోపాటు ప్రభుత్వ పథకాలు తోడైతే వృద్ధులకు ముసలితనం భారంగా మారబోదని , అన్ని విధాలుగా వయోజనులను ఆదుకోవాలని యాదగిరిగుట్ట మండల టాస్కా ( తెలంగాణ ఆల్ సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్) అధ్యక్షుడు ముడుంబై జయమోహనా చార్య, ప్రధాన కార్యదర్శి పులుగం చక్రపాణి పభుత్వానికి విజ్ఞప్తి చేశారు. మండలంలోని జంగంపల్లి, రాళ్లజనగాం గ్రామాల్లో డాక్టర్ రాగి సహదేవ్, నూకల సుధాకర్ రెడ్డి, గుంటి యాదగిరి, గుండ్లపల్లి మల్లేశం గౌడ్, చంద్రయ్య గౌడ్, వెలిశాల బ్రహ్మాచారిలతో కూడిన టాస్కా బృందం చట్టం పై వృద్ధుల్లో అవగాహన కల్పించారు. ఆర్టీసీ బస్సుల్లో, రైళ్లలో వృద్ధులకు చార్జీలో రాయితీ ఇవ్వాలని, ప్రైవేట్ కార్పొరేట్ ఆస్పత్రుల్లో ఉచిత వైద్యం అందించాలని, యాదగిరిగుట్ట లో 150 పడకల ఉచిత వృద్ధాశ్రమం నిర్మించాలని వారు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. జంగంపల్లి లో పసుపునూరి జగన్నాథం, అందెల శ్రీరాములు, మాటూరి నర్సింహులు, ఆకుల పుష్పమ్మ, అందెల గురువమ్మ, పెంటమ్మ, గుండ్ల మల్లారెడ్డి, అరిగే యాదగిరి, మాటూరి రాములమ్మ, నాయిని వెంకటమ్మ తదితరులు పాల్గొన్నారు. రాళ్లజనగాం లో టి రవీందర్ రెడ్డి, జిల్లా యుగాలు, జిల్లా జగన్నాథం, తుమ్మల బిక్షపతి, తుమ్మల మల్లేశం, దూసరి గణేష్, వెంకటేష్, టి వెంకయ్య, తుమ్మల నర్సింహులు, దూసరి సత్తయ్య, రాములు, తుమ్మల సత్యనారాయణ, దూసరి పెద్ద వెంకటయ్య, పద్మారెడ్డి, చంద్రకళ, పుష్మమ్మ, బాలమని, స్వామి, భారతమ్మ, కన్నెబోయిన రాజమల్లయ్య తదితరులు పాల్గొన్నారు.



# గూగుల్ క్రోమ్ బ్రౌజర్ వాడుతున్న విండోస్, మాక్ యూజర్లను కేంద్రం హెచ్చరిక

**న్యూఢిల్లీ(ఆకాంక్ష న్యూస్) :** గూగుల్ క్రోమ్ బ్రౌజర్ వాడుతున్న విండోస్, మాక్ యూజర్లను కేంద్రం హెచ్చరించింది. గూగుల్ క్రోమ్‌లో పలు లోపాలు ఉన్నాయని.. వాటిని హ్యాకర్స్‌కు అవకాశంగా మారే అవకాశం ఉందని కేంద్ర ప్రభుత్వంలో నడిచే కంప్యూటర్ ఎమర్జెన్సీ రెస్పాన్స్ టీమ్ పేర్కొంది. విండోస్ ఆపరేటింగ్ సిస్టమ్, మ్యాక్ యూజర్స్‌తో పాటు మ్యాక్ యూజర్లు అప్రమత్తంగా ఉండాలని సూచించింది. గూగుల్ క్రోమ్‌లోని లోపాలతో ఆయా కంప్యూటర్స్ హ్యాకర్ల బారినపడే ప్రమాదం ఉంటుందని చెప్పింది. సమాచారాన్ని తస్కరించే అవకాశాలుంటాయని పేర్కొంది. హ్యాకర్స్ నుంచి తప్పించుకునేందుకు యూజర్లు తప్పనిసరిగా క్రోమ్‌ని అప్‌డేట్ చేయాలని సూచించింది. క్రోమ్ సెక్యూరిటీ ప్యాచ్‌లు వస్తే.. వెంటనే అప్‌డేట్ చేయాలని చెప్పింది. ముఖ్యంగా.. 136.0.7103.48/49కి ముందు వెర్షన్ గూగుల్ క్రోమ్‌ని వాడుతున్నట్లయితే తప్పనిసరిగా అప్‌డేట్ చేయాలని చెప్పింది.విండోస్, మ్యాక్ ఓఎస్‌లోయూజర్లు తప్పనిసరిగా అప్‌డేట్ చేయాలని తెలిపింది. హెచ్‌టీఎంఎల్‌లో హీప్ బఫర్ ఓవర్‌ఫ్లో, అవుట్ ఆఫ్ బౌండ్స్ మెమరీ యాక్సెస్, %ణవజుశీశ్రీం%లో లోపాల కారణంగా హ్యాకర్లు వాటిని సద్వినియోగం చేసుకోవచ్చని పేర్కొంది. దాంతో సున్నితమైన డేటాను యాక్సెస్ చేయడంతో పాటు సిస్టమ్‌ని వారి నియంత్రణలోకు తీసుకునే అందుకు అవకాశం ఉందని హెచ్చరించింది. అలాగే, లినక్స్ ) ఓఎస్‌లో గూగుల్ క్రోమ్ 136.0.7103.59 వర్షెన్లకు ముందు వాడే వారంతా లేటెస్ట్ బ్రౌజర్‌కు మారాలని లేకపోతే.. అప్‌డేట్ చేసుకోవాలని సూచించింది. ఈ విషయంలో గూగుల్‌కు సమాచారం అందడంతో సెక్యూరిటీ ప్యాచ్‌లు విడుదల చేసిందని తెలిపింది. %జప్త్రతీశీఎవ% ని అప్‌డేట్ చేసేందుకు.. ఎగువ కుడి వైపున ఉన్న మూడు చుక్కలపై క్లిక్ చేయాలి. అందులో ఎడమవైపు కింద ఎబౌట్ అనే ఆప్షన్ కనిపిస్తుంది. ఆ ఆప్షన్‌పై క్లిక్ చేయగానే ఆటోమేటిక్ బ్రౌజర్ అప్‌డేట్ అవుతుంది.

# దర్శన్ కుటుంబ సభ్యులను పరామర్శ.



**ఆకాంక్ష, మే 14, ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా బ్యూరో/మిడ్జిల్:** జడ్చర్ల మున్సిపాలిటీ పరిధిలోని 17వ వార్డు కు చెందిన మలిదశ తెలంగాణ ఉద్యమకారుడు దర్శన్ (56) గత నాలుగు రోజుల క్రితం అనారోగ్యంతో బాధపడుతు మృతి చెందారు, విషయం తెలుసుకున్న రాష్ట్ర మాజీ మంత్రి డాక్టర్ సి.లక్ష్మారెడ్డి బుధవారం నివాసానికి చేరుకుని దర్శన్ కుటుంబ సభ్యులను రాష్ట్ర మాజీ మంత్రి డాక్టర్ సి లక్ష్మారెడ్డి పరామర్శించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ.. దర్శన్ పార్టీ ఆవిర్భావం నుంచి వెన్నంటుగా నిలిచి బిఆర్ఎస్ పార్టీ కోసం పనిచేశారని గుర్తు చేశారు. దర్శన్ మృతి భాధ కలిగించిందని పేర్కొన్నారు. దర్శన్ కుటుంబ సభ్యులకు అన్ని విధాలా అండగా ఉంటామని మాజీ మంత్రి డాక్టర్ సి లక్ష్మారెడ్డి అన్నారు.

# రాబోయే స్థానిక సంస్థ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయం తథ్యం.



**ఆకాంక్ష, మే 14, ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా బ్యూరో/మిడ్జిల్ :** ప్రభుత్వం చేపట్టిన పలు సంక్షేమ పథకాలు వల్ల ప్రజలు సంతోషంగా ఉన్నారని, రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులే విజయం సాధిస్తారని బాదేపల్లి మార్కెట్ డైరెక్టర్ చిల్వేర్ సత్యంగౌడ్ అన్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ... రేవంత్ రెడ్డి హాయంలోనే అభివృద్ధి జరుగుతుందన్నారు. కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లడానికి రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా ముందుకు సాగుతామన్నారు.

# హౌసింగ్ కార్యాలానికి స్థల సేకరణ.



**మిడ్జిల్, ఆకాంక్ష:** మిడ్జిల్ మండలంలో హౌసింగ్ కార్యాలయం నిర్మించడానికి అధికారులు స్థలాన్ని పరిశీలించారు. స్థల సేకరణలో ఎంపీడీవో గీతాంజలి, తహసిల్దార్ యూపీ. రాజు, మిడ్జిల్ మాజీ సర్పంచ్ శారదా వెంకటయ్య, తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధి పనిని తీసివేసే కుట్ర కేంద్ర ప్రభుత్వం మానుకోవాలి !



**ఆకాంక్ష, మే 14(యాచారం)** బిజెపి కేంద్ర ప్రభుత్వం ఉపాధి హామీ చట్టాన్ని నిర్వీర్యం చేసే కుట్ర మానుకోవాలి అని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు పి అంజయ్య అన్నారు . యాచారం మండల పరిధిలోని నాజ్జిక్ సింగారం లో ఉపాధి కూలీల దగ్గరకు వెళ్లి పలు సమస్యల గురించి అనంతరం ఆయన మాట్లాడుతూ...కూలీల సమస్యలు పరిష్కరించాలి.ఉపాధి కూలీలకు రోజు కూలి రూ.600 ఇవ్వాలని సంవత్సరానికి 200 రోజులు పని కల్పించాలని ,2 నెలల పెండింగ్ బిల్లులు వెంటనే చెల్లించాలి.20 న జరిగే గ్రామీణ బందు ను జయప్రదం చేయండి.30 న కలెక్టరేట్ వద్ద జరిగే మహా ధర్నా ను విజయవంతం చేయాలని పి.అంజయ్య పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు ఎం. జంగయ్య,గోపాల్,సంజీవ, నర్సింహా తదితరులు పాల్గొన్నారు.

# కొత్తపల్లిలో ఇసుక క్వారీ రద్దు చేయాలి.



**ఆకాంక్ష, మే 14, ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా బ్యూరో/ మిడ్జిల్ :** మిడ్జిల్ మండలంలోని కొత్తపల్లి వాగు నుంచి ఇసుక తరలింపుకు అక్రమంగా సర్వేయర్ తప్పుడు రిపోర్ట్ ఇచ్చారని, ఇసుక అనుమతుల కు సహకరించిన మిడ్జిల్ తహసిల్దారును సస్పెండ్ చేయాలని బీజేపీ నాయకులు డిమాండ్ చేశారు. అక్రమంగా ఇసుక తరలింపును రద్దు చేయాలని బిజెపి నాయకులు ధర్నా చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఎర్ర మట్టి, కెనాల్ మొరం తరలించే మాఫియాకు, దేవాలయం భూములకు తప్పుడు లీగల్ సర్టిఫికెట్లు ఇచ్చి తహసిల్దార్ అక్రమాలకు పాల్పడుతున్నాడని ఆరోపించారు. ఉన్నతాధికారులు పరిశీలించి మిడ్జిల్ తహసిల్దారును సస్పెండ్ చేయాలని కోరారు. ఈకార్యక్రమంలో బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్. రాజేశ్వర్, బీజేవైఎం జిల్లా అధ్యక్షుడు పల్లె తిరుపతి, బిజెపి మండల అధ్యక్షులు నరేష్ నాయక్, నాయకులు బుచ్చయ్య, వెంకటేష్, రామకృష్ణ, భీమయ్య, పిఎస్ఎస్ డైరెక్టర్,వాసుదేవ్, నరేష్, శేఖర్, మల్లేష్, హుస్సేన్, ప్రేమ్ గౌడ్, నరేష్, జంగల్య, శేఖర్, అరవింద్,శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

## డీసీఎం డ్రైవర్ అతివేగం, నిర్లక్ష్యంతో వ్యక్తి దుర్మరణం



**ఆకాంక్ష ,మే 14 (రాజేంద్రనగర్ ప్రతినిధి):** అతివేగంగా దూసుకు వెళ్తున్న ఓ డి సి ఎం డ్రైవర్ నిర్లక్ష్యం కారణంగా ముందు వెళ్తున్న మరో డిసిఎం ను ఢీకొట్టడంతో డీసీఎం లో ఉన్న ఓ వ్యక్తి దుర్మరణం చెందారు ఈ సంఘటన శంషాబాద్ రాజీవ్ గాంధీ ఇంటర్నేషనల్ ఎయిర్ పోర్టు పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. ఈ సంఘటనకు సంబంధించిన పూర్తి వివరాలు పోలీసుల కథనం ప్రకారం ఇలా ఉన్నాయి. కరీంనగర్ జిల్లా వంగర మండలం భీమదేవరపల్లి గ్రామానికి చెందిన కల్వ ఐలయ్య (40) మేడ్చల్ జిల్లా గుండ్ల పోచంపల్లి గ్రామంలో తన భార్య ఇల్లాలైన కల్వ లలిత(37)తో కలిసి నివాసం ఉంటున్నారు. కల్వ ఐలయ్య కండ్లకోయ గ్రామంలోని రిలయన్స్ వెజిటేబుల్స్ యందు సూపర్వైజర్ గా పనిచేస్తున్నారు. గత 15 రోజుల క్రితం అతడిని మామిడిపల్లి గ్రామంలోని రిలయన్స్ వెజిటేబుల్స్ కు బదిలీ చేశారు. దీంతో అతడు ఈ నెల 13వ తేదీన సాయంత్రం 7:30 గంటలకు ఏపీ 28 టి ఏ 7317 నంబర్ గల డీసీఎం వాహనంలో కూరగాయల లోడుతో బయలుదేరింది.కండ్లకోయ గ్రామానికి చెందిన ఆలకుంట రాజు (25) డీసీఎం వాహనాన్ని నడుపుతుండగా పక్కన కల్వ ఐలయ్య కూర్చొని ఉన్నాడు. అతివేగంతో దూసుకు వెళ్తున్న డీసీఎం వ్యాను ముందు వెళ్తున్న మరో వాహనాన్ని ఢీకొట్టింది. దీంతో డీసీఎం వ్యాను నుజ్జు నుజ్జు అయ్యింది.ఈ ఘటనలో డీసీఎం వ్యాన్ క్యాబిన్లో లో కూర్చున్న ఐలయ్య క్యాబిన్లో ఇరుక్కుపోయి దుర్మరణం చెందాడు. మృతుడి భార్య లలిత ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## ఎల్ఆర్ఎస్ విషయంలో ప్రభుత్వం ఆలోచించాలి.



**ఆకాంక్ష, మే 14, ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా బ్యూరో/ మిడ్జిల్ :** ఎల్ఆర్ఎస్ విషయంలో రాష్ట్ర ప్రభుత్వం ఆలోచన చేయవలసిన అవసరం ఎంతైనా ఉందని బిజెపి కిసాన్ మోర్చ రాష్ట్ర ఉపాధ్యక్షుడు యంబి బాలకృష్ణ తెలిపారు. ఎల్ఆర్ఎస్ చట్టం రాకముందు స్థలంకొని బ్రతుకు తెరువు కోసం ఎక్కడికో వెళ్లిన వారి ప్లాట్ ఎవరో ఒకరు దొంగ రిజిస్ట్రేషన్ చేయించుకొని, నలుగురి పేరిట మార్పిడి చేసుకొని లింక్డ్ డాక్యుమెంట్ తయారు చేసుకొన్నారని గుర్తు చేశారు. ఎల్ఆర్ఎస్ చేసుకొని ఇండ్లు కట్టుకున్న తర్వాత స్వంత ప్లాట్ దారుడు వచ్చి చూస్తే బిల్డింగ్ లు తయారు వల్ల గొడవలు తప్పా,న్యాయం ఎక్కడుందని ఆరోపించారు. జడ్చర్ల మున్సిపాలిటీలో కొన్ని వందలకొద్ది లేఅవుట్లలో పది శాతం స్థలాలు కూడా దొంగ రిజిస్ట్రేషన్లు చేసి ఎల్ఆర్ఎస్ కు దరఖాస్తులు చేసుకున్నారన్నారు. ఈ విషయంపై ఎల్ఆర్ఎస్ ను రద్దు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## షాదీ ముబారక్,కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ చేసిన ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్



**ఆకాంక్ష ,మే 14 (రాజేంద్రనగర్ ప్రతినిధి):** రాజేంద్రనగర్ నియోజకవర్గం శంషాబాద్ మున్సిపాలిటీలోని మండల కార్యాలయంలో 53 మంది లబ్ధిదారులకు షాదీ ముబారక్ కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ కార్యక్రమం బుధవారం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన స్థానిక ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ 53 లక్షల 6వేల 148 రూపాయల చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ మాజీ చైర్మన్ సుస్మా మహేందర్ రెడ్డి, తహసిల్దార్ రవీందర్ దత్తు, మండల అభివృద్ధి అధికారిని మున్ని, మండల పార్టీ సీనియర్ నాయకులు చంద్రారెడ్డి, తన్విరాజు లు పాల్గొన్నారు.

## నర్సరీని సందర్శించిన ఉర్కొండ మండల ఎంపిడిఓ కృష్ణయ్య.



**ఆకాంక్ష ,మే 14,ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా బ్యూరో/ మిడ్జిల్:** ఉర్కొండ మండలంలోని నర్సంపల్లి, ఊర్కొండపేట్ నర్సరీలను మండల ఎంపిడిఓ కృష్ణయ్య సందర్శించారు. ఊర్కొండపేట నర్సరీ స్థలాన్ని పరిశీలించారు. అదేవిదంగా వనమహోత్సవం కార్యక్రమం క్రింద రాబోయే రెండు సంవత్సరాలకు పెద్ద మొక్కలు నాటుటకు ఊర్కొండ మండలానికి 41670 లక్ష్యంగా పెంచాలని తెలిపారు. నర్సంపల్లి గ్రామంలో ఇందిరమ్మ ఇండ్లు మంజూరైన ఇంకా పనులు ప్రారంభించని లబ్ధిదారులకు త్వరగా పనులు ప్రారంభించాలని చెప్పారు. ఏపీఓ నర్సింహా, పంచాయతీ కార్యదర్శులు మంజుల, ఇబ్రహీం, ఇందిరమ్మ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## పారిశుద్ధ్య పనులు పరిశీలించిన కమీషనర్ బి.శరత్ చంద్ర




**ఆకాంక్ష ,మే 14 (రాజేంద్రనగర్ ప్రతినిధి):** బండ్లగూడ జాగీర్ నగర పాలక సంస్థ పరిధిలో 17వ డివిజన్ లోని ప్రశాంత్ నగర్ కాలనీ లో అండర్ డ్రైనేజ్ క్లినింగ్ ప్రక్రియను కమిషనర్ బి శరత్ చంద్ర బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ..... బండ్లగూడ జాగీర్ లో సాంకేతిక పరిజ్ఞానం ఉన్న ఆపరేటర్స్ తో మేకనైజ్డ్ అండర్ డ్రైనేజ్ క్లినింగ్ మాత్రమే జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో శానిటరీ జవాన్లు సురేష్, రాము పాల్గొన్నారు.

# పార్టీల నడుమ డీల్ కుదిరింది..నాయకుల నడుమరాజీ జరిగింది

- సోనియమ్మ మాట నిలబెట్టుకుంది..
- కాలం చెల్లిన కమ్యూనిజానికి ఈ దేశంలో స్థానం లేదు
- దేశ సమైక్యత కోసం ప్రతి ఒక్కరూ తిరంగా యాత్రలో భాగస్వాములు కావాలి
- బిజెపి పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ ఎన్.వి.ఎస్.ఎస్. ప్రభాకర్



**హైదరాబాద్(ఆకాంక్ష న్యూస్) :** పార్టీల నడుమ డీల్ కుదిరింది.. నాయకుల నడుమరాజీ జరిగింది..సోనియమ్మ మాట నిలబెట్టుకుందని,బిజెపి పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ ఎన్.వి.ఎస్.ఎస్. ప్రభాకర్ అన్నారు. బుదవారం బిజెపి తెలంగాణ రాష్ట్ర కార్యాలయంలో మీడియా సమావేశంలో మాట్లాడుతూ ఇప్పుడు కేసీఆర్ మాట నిలబెట్టుకోవడానికి బీఆర్ఎస్ %-% కాంగ్రెస్ విలీనం తప్పదన్నదే స్పష్టమవుతోందన్నారు. ఇది జూన్ 2 తర్వాత జరుగుతుందా, లేక డిసెంబర్ 9 తర్వాతనా అన్నదే ప్రశ్న..!బీఆర్ఎస్ నాయకుడు హరీష్ రావు ఇటీవల చేసిన "కేటీఆర్ నేతృత్వంలో పనిచేస్తున్నాను" వ్యాఖ్యపై స్పందిస్తూ, గత పదేళ్ల పాలనంతా కేసీఆర్ ఆధ్వర్యంలో సాగిందనేది స్పష్టంగా ఉండగా, ఇప్పుడు అకస్మాత్తుగా ఈ ప్రకటన ఎందుకు వచ్చిందన్నది సమాజం ఎదురుచూస్తున్న అంశమని భారతీయ జనతా పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎన్.వి.ఎస్.ఎస్. ప్రభాకర్ పేర్కొన్నారు. ఒకవైపు రాజీ జరిగింది. సోనియమ్మ మాట నిలబెట్టుకుంది. ఇక మిగిలింది విలీనమే తరువాయి. అక్కడ నుంచి ఏం చేయాలనేటువంటి వ్యవహారంలో భాగంగానే డీల్ కుదిరిందంటూ సంచలన వ్యాఖ్యలు చేశారు. జూన్ 2 లేదా డిసెంబర్ 9 తర్వాత బీఆర్ఎస్ %-% కాంగ్రెస్ పార్టీల విలీన ప్రక్రియ తథ్యమని పేర్కొన్నారు. అదేవిధంగా ముఖ్యమంత్రి మార్పు కూడా జరుగుతుందని ఆయన జోస్యం చెప్పారు. భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఎన్.వి.ఎస్.ఎస్. ప్రభాకర్ ఈ వ్యాఖ్యలు చేశారు. కవిత కేసు విషయంలో కాంగ్రెస్ పార్టీకి చెందిన ప్రముఖ న్యాయవాదిని రాజ్యసభకు పంపడం, రెండు పార్టీల మధ్య అంతర్గత ఒప్పందాన్ని స్పష్టంగా చూపిస్తుందని అభిప్రాయపడ్డారు. ఆ తర్వాత క్రమంలోనే వివిధ కేసుల్లో విచారణ కమిటీలు మందకొడిగా ఎలా సాగుతున్నాయో ప్రజలందరు చూశారు.బీఆర్ఎస్ పాలనలోనూ, కాంగ్రెస్ ప్రభుత్వం పాలనలోనూ సంక్షేమ పథకాలు సామాన్యులకు చేరకపోవడం బాధాకరమని విమర్శించారు. గ్రామ సభల ఆధారంగా లబ్ధిదారుల ఎంపిక జరగకపోవడం వల్ల పథకాలు లక్ష్యాన్ని అందుకోవడం లేదన్నారు. ఇందిరమ్మ ఇళ్ల కేటాయింపు విషయంలో రాజకీయ నేపథ్యం లేనివారిని, పేదలను, దివ్యాంగులను ఉపేక్షించడం దురదృష్టకరమని తెలిపారు. గత ప్రభుత్వాల మాదిరిగానే ప్రస్తుత ప్రభుత్వంలోనూ పథకాల అమలుపై న్యాయ విచారణ జరగాలని బిజెపి డిమాండ్ చేస్తుందని తెలిపారు. మరోవైపు చూస్తే.. అప్పటి పది సంవత్సరాల బీఆర్ఎస్ పాలనలో... ఇప్పటి 15 మాసాల కాంగ్రెస్ పాలనలో సంక్షేమ పథకాల అమలు ఏ గ్రామపంచాయతీలో లేదా నగరంలో లేదా జిల్లాలో ... గ్రామ సభల యొక్క ఆధారంగా ఎంపిక జరగడం లేదు.దీంతో చిట్టచివరి పేదవాడికి, నిజమైన అర్హులకి, బీదలకు ప్రభుత్వ పథకాల ఫలాలు చెందకుండా, చేరకుండా.. వీరి రాజకీయ నిర్ణయాల వల్ల అప్పుడు వాళ్లకు (బీఆర్ఎస్) చెందినవాళ్లకు.. ఇప్పుడు వీళ్లకు (కాంగ్రెస్) చెందినవాళ్లకే దక్కుతున్నాయి.గత బీఆర్ఎస్ పాలనలో, ప్రస్తుత కాంగ్రెస్ పాలనలో ఖచ్చితంగా సంక్షేమ పథకాల లబ్ధిదారుల ఎంపిక విషయంలో ముమ్మాటికీ న్యాయ విచారణ జరిగితీరాలి.ప్రతి సంక్షేమ పథకం రూపకల్పన, నిర్మాణంలో .. కేంద్ర నిధులు, రాష్ట్ర నిధులు ఉంటాయి. కాబట్టి విచారణ చేయాలని డిమాండ్ చేస్తున్నాం.ఆపరేషన్ సిందూర్ విజయవంతమైంది. భారత్ అనుకున్న లక్ష్యాలను అతితక్కువ కాలంలో సాధించడంతో పాటు ప్రపంచ దేశాల్లో పాకిస్థాన్ ను మరోసారి ఏకాకిని చేసిన చరిత్ర భారత ప్రధాని నరేంద్ర మోదీ గారిది.దాంతో పాటు ఈ ఆపరేషన్ సిందూర్ ఇంకా ముగియలేదని, తూటాకు మిస్సైల్ తో ధీటుగా సమాధానం చెబుతామని పాకిస్థాన్ ను హెచ్చరించారు.ప్రపంచ దేశాలు భారత్ కు బాసటగా నిలుస్తుంటే భారతదేశంలోని కమ్యూనిస్టు పార్టీలు మాత్రం మొక్కుబడిగా మొట్టికాయలు కొట్టినట్లుగా ఉగ్రవాదాన్ని తప్పుబట్టారే గాని, ఒక్కసారి కమ్యూనిస్టుల సమావేశాలు, కౌన్సిల్ సమావేశాల్లో కూడా ఉగ్రవాదాన్ని అణచివేయాలని, ఉగ్రవాదులను పెంచి పోషిస్తూ ప్రేరేపిస్తున్న దేశాల పట్ల కఠినంగా వ్యవహరించాలని తీర్మానం చేసినపాపాన పోలేదు.మొదటినుంచి దౌత్య పరంగా బంధించాలని అడిగారు. పెహల్గామ్ ఉగ్రవాద ఘటన కారకులను అణచివేయాలని, మట్టుబెట్టాలని, శిక్షించాలని ఒక్క కమ్యూనిస్టు నాయకుడు మాట్లాడలేదు.త్రిపురలో కమ్యూనిస్టు పార్టీ తిక్క అణచివేసినా, కేరళలోఖతం చేసినా, బెంగాల్ లో భాజా బజాయించినా.. దేశంలో కమ్యూనిస్టులకు కాలం చెల్లిందని అనేక సందర్భాల్లో పౌరులు తీర్పునిచ్చినా ఇంకా వాళ్ల బుద్ధిమారడం లేదు.అంతర్జాతీయవాదమే తమ విధానం అనేలా రష్యాకి దాసోహమనడం, చైనాకి బాసటగా ఉండటం, వియత్నాం కోసం జెండా ఎత్తేటువంటి చర్యలు ఇప్పటికైనా కమ్యూనిస్టులు మానుకోవాలి.ఒక రాజకీయ పార్టీ.. తన పార్టీ విస్తరించాలని, తాను నాయకత్వం వహించాలని ప్రజల ముందుకు రావాలి. కాని కమ్యూనిస్టుల ఆలోచన అలా లేదు. కేవలం బిజెపి విమర్శించాలి, బిజెపిని ఓడగొట్టాలి అనేదానిపైనే కమ్యూనిస్టులు చర్చలు, తీర్మానాలు, నిర్ణయాలు చేసి మద్దతు కూడగట్టినా కమ్యూనిస్టు పార్టీలను బంగాళాఖాతంలో కలిపింది బిజెపినే.ఇప్పటికైనా అవాకులు, చెవాకులు మానుకోవాలని హెచ్చరిస్తున్నాం.అంతర్జాతీయ వాదాన్ని వీడి, ప్రధాన జాతీయ జీవన స్రవంతిలో కలవండి. ఉగ్రవాదాన్ని మట్టుబెట్టాలని తీర్మానించండి.ఓవైపు దేశమంతా ఉగ్రవాదాన్ని మట్టుబెట్టడం కోసం ముందడుగు వేయాలని కోరుతుంటే... సమాజంలో హత్యలే మార్గమని, హత్యల ద్వారానే సమసమాజం ఏర్పడుతుందని భావించే వ్యక్తుల కోసం ప్రతిరోజు మాట్లాడటం కమ్యూనిస్టులకు పరిపాటిగా మారింది.కాలం చెల్లిన కమ్యూనిజానికి ఈ దేశంలో స్థానం లేదు. ఆపరేషన్ సిందూర్ విజయాన్ని ప్రశంసిస్తూ, పాక్‌ను ప్రపంచ దేశాల ముందు ఒంటరిగా నిలబెట్టేలా భారత్ ఆపరేషన్‌ను విజయవంతంగా నిర్వహించిందని అన్నారు. దేశ భద్రత విషయంలో కూడా కమ్యూనిస్టు పార్టీలు స్పష్టత లేకుండా, మౌనం పాటించడం, విదేశీ నినాదాల వెంట నడవడం తగదన్నారు. కమ్యూనిస్టుల కాలం గడిచిపోయిందని విమర్శించారు. కుల, మత, ప్రాంతీయవాదాలకు భిన్నంగా దేశ సమైక్యత కోసం ప్రతి ఒక్కరూ 'తిరంగా యాత్ర'లో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. కాబట్టి అటక్ నుంచి కటక్.. కశ్మీర్ నుంచి కన్యాకుమారి వరకు కుల, మత, ప్రాంతాల భేదాలను వీడి.. తిరంగా యాత్రను ఆహ్వానించి పాల్గొనాలన్నారు.

## నెంబర్ ప్లేట్లు లేని వాహనాలు యదేచ్చేగా రోడ్ల మీద ప్రయాణం

### ప్రమాదం జరిగితే సమాచారాన్ని అందించలేని స్థితి: భాను ప్రసాద్



**చిలకలూరిపేట, ఆకాంక్ష:** వినుకొండ దగ్గర్లో జరిగిన రోడ్డు ప్రమాదం కారణంగా నలుగురు ప్రాణాలు కోల్పోవడం దురదృష్టకరమని లోక్ సత్తా పార్టీ రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ కమిటీ మెంబర్ మాదాసు భాను ప్రసాద్ అన్నారు. ప్రమాదం జరిగినప్పుడు వాటి గురించి మాట్లాడుకోవడం మినహా ప్రమాదాల నివారణకు పటిష్టమైన చర్యలు తీసుకోవడం లేదని అన్నారు. ఇవన్నీ నివారించతగిన ప్రమాదాలని భాను ప్రసాద్ అన్నారు. ప్రపంచంలో ఈ మాదిరిగా మరే దేశంలో రోడ్డు ప్రమాదాల కారణంగా ప్రాణా నష్టం జరగట్లేదు అని అన్నారు. అయినా, అధికారులు అలసత్వం వీడి పటిష్టమైన చర్యలు చేపట్టడంలో విఫలమవుతున్నారని అన్నారు. చిలకలూరిపేట పట్టణంలో వాహనాలకు నెంబర్ ప్లేట్లు లేకుండా యదేచ్ఛగా తిరగడుతూ ప్రమాదాలకు కారణమవుతున్న పట్టించుకునే నాధుడే లేరని అన్నారు. వాహనాలకు నెంబర్ ప్లేట్లు వాడకుండా నేరాలకు పాల్పడిన, యాక్సిడెంట్స్ చేసి ఆపకుండా వెళితే ఎలా పట్టుకోగలుగుతారని అన్నారు? ప్రధాన రహదారులలో సైతం త్రిబుల్ రైడింగ్ చేస్తున్న, మద్యం తాగి వాహనాలు నడుపుతున్న, మైనర్లు వాహనాలు నడుపుతున్న తగిన చర్యలు తీసుకోలేకపోవడం విచారకరమని అన్నారు. జరుగుతున్న ప్రమాదాలను దృష్టిలో పెట్టుకొని ప్రమాదాల నివారణకు అన్ని రకాల చర్యలు తీసుకోవాలని, మీడియా ద్వారా ప్రజలకు అవగాహన కల్పించాలని కోరారు.

## నగర పరిధిలోగల వీధులన్నీ జోన్లు వారీగా విభజించండి.....



**విజయవాడ,, ఆకాంక్ష:** నగర పరిధిలోగల వీధులన్నీ జోన్లు వారీగా విభజించాలని చీఫ్ సిటీ ప్లానర్స్ సంజయ్ రత్నకుమార్ అన్నారు. విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర అదేశాల మేరకు బుధవారం ఉదయం ప్రధాన కార్యాలయంలో గల నూతన భవనంలోని మీటింగ్ హాల్ నందు చీఫ్ సిటీ ప్లానర్ సంజయ్ రత్నకుమార్ పట్టణ ప్రణాళిక సిబ్బంది, ప్లానింగ్ సెక్రటరీలతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా చీఫ్ సిటీ ప్లానర్ మాట్లాడుతూ ప్లానింగ్ సెక్రెటరీ దగ్గర నుండి అసిస్టెంట్ సిటీ ప్లానర్ వరకు ఫీల్డ్ సిబ్బంది ప్రతిరోజూ ఉదయం 6 గంటల నుండి 8 గంటల వరకు ఫీల్డ్ లో ఉండి ప్రజా సమస్యలను తెలుసుకుంటూ మాస్టర్ ప్లాన్ ప్రకారంగా విధులు నిర్వహించాలని, నిర్మాణం జరుగుతున్న ప్రతి భవనానికి కచ్చితంగా గ్రీన్ మ్యాట్ ఉండాలని, కన్స్ట్రక్షన్ అండ్ డెమోలేషన్ వ్యర్థాలను ఎప్పటికప్పుడు తొలగించాలని, సెంట్రల్ మీడియన్లో మెయిన్ రోడ్లలో ఫ్లెక్సీలు బ్యానర్లు పోస్టర్లు ఏమన్నా ఉన్నచో వెంటనే తొలగించాలని అన్నారు. తాజాగా నిర్వహించిన టౌన్ వెండింగ్ కమిటీ లో తీసుకున్న నిర్ణయాన్ని అనుసరిస్తూ వీధి వ్యాపారస్తులకు, వీధి వ్యాపారస్తుల చట్టం ప్రకారం ఉన్న రెడ్ జోన్, యంబర్ జోన్, గ్రీన్ జోన్లను గుర్తించేందుకు పట్టణ ప్రణాళిక సిబ్బంది క్షేత్రస్థాయిలో పరిశీలించి విజయవాడ నగర పరిధిలోగల వీధులన్నీ జోన్లు వారీగా విభజించి నివేదికను సమర్పించాలని ఆదేశించారు.ఈ సమావేశంలో డిప్యూటీ సిటీ ప్లానర్ చంద్రబోస్, అసిస్టెంట్ సిటీ ప్లానర్లు మోహన్ బాబు, రాంబాబు, టౌన్ ప్లానింగ్ సూపర్వైజర్లు టౌన్ ప్లానింగ్ ఆఫీసర్లు, ప్లానింగ్ సెక్రటరీలు పాల్గొన్నారు.

## రైతులకు 4,50,000 మొక్కల ఉచిత పంపిణీకై అవగాహన ఒప్పందం



**చిలకలూరిపేట , ఆకాంక్ష:** పట్టణంలో అసిస్ట్ సేవా సంస్థ నందు రైతుల ఆర్థిక అభివృద్ధి , ఉద్యానవన అభివృద్ధి మరియు పర్యావరణ పరిరక్షణను లక్ష్యంగా పెట్టుకొని స్థానిక అసిస్ట్ మరియు వ్యవసాయం ఆధారిత టెక్నాలజీ సంస్థ వరాహ మధ్య అవగాహన ఒప్పందం కుదిరింది. ఈ ఒప్పందాన్ని అసిస్ట్ వ్యవస్థాపకులు డాక్టర్ రంగారావు మరియు వరాహ మేనేజర్ ఎం ఎస్ ఎస్ మూర్తి పరస్పరంగా మార్చుకున్నారు. ఈ ఒప్పందం ప్రకారం వచ్చే సీజన్లో ఐదు కోట్ల 24 లక్షల రూపాయలు విలువ కలిగిన మొక్కలను ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా సుమారు పది జిల్లాల్లోని రైతులకు ఉచితంగా పంచనున్నారు. ఈ కార్యక్రమం ద్వారా రైతులకు దీర్ఘకాలిక ఆదాయ వనరులు అందుబాటులోకి రాగా పర్యావరణ పరిరక్షణకు తోడ్పడనుంది. ఈ సందర్భంగా జాస్టి రంగారావు మాట్లాడుతూఅసిస్ట్ స్థాపన నుండే గ్రామీణ అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తుంది. వరాహ సంస్థతో భాగస్వామ్యంగా పండ్ల తోటలు మరియు వన జాతుల మొక్కల ఉచిత పంపిణీ ద్వారా గ్రామీణ రైతులను స్థిరమైన ఆదాయ మార్గాల వైపు నడిపించగలమని విశ్వాసం దాన్ని తెలియజేశారు. ఎంఎస్ఎస్ మూర్తి మాట్లాడుతూ వరాహ్ శాస్త్రీయ పంటల విశ్లేషణ ద్వారా రైతుల ఆదాయాన్ని పెంచడానికి లక్ష్యంగా పెట్టుకుంది. అసిస్ట్ తో కలిసి పనిచేయడం వలన మా లక్ష్యం గ్రామీణ స్థాయిలో విజయవంతంగా అమలవుతుంది అని తెలిపారు.

# యార్లగడ్డ చొరవతో విద్యుత్ ప్రమాద మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం



**బాపులపాడు, ఆకాంక్ష:** విద్యుత్ ప్రమాద మృతుని కుటుంబానికి ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు చొరవతో నష్టపరిహారం అందింది. బాపులపాడు మండలం, బండారుగూడెం గ్రామానికి చెందిన మరీదు గోవిందులు (33 ) ఈ ఏడాది జనవరి నెల 12 వ తేదీ విద్యుత్ షాక్ గురై ప్రాణాలు కోల్పోయాడు. మృతునికి భార్య, ఒక కుమార్తె (2 )లు ఉండగా కుటుంబ పెద్ద మరణంతో వీరిద్దరు అనాథలుగా మిగిలారు. దీంతో ఈ కుటుంబ దుస్థితిని బండారు గూడెం గ్రామ పార్టీ అధ్యక్షులు కొండేటి నాగరాజు ప్రభుత్వ విప్, గన్నవరం నియోజకవర్గ శాసనసభ్యులు యార్లగడ్డ వెంకట్రావు దృష్టికి తీసుకువెళ్లారు. వెంటనే స్పందించిన యార్లగడ్డ విద్యుత్ శాఖ అధికారులతో మాట్లాడి మృతుని భార్య పిల్లల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని మృతుని కుటుంబానికి పరిహారం అందించాలని ఆదేశించారు. మృతుని కుటుంబ సభ్యులకు సహకరించాలని తన వ్యక్తిగత సిబ్బందిని ఎమ్మెల్యే యార్లగడ్డ ఆదేశించారు. ఈ మేరకు విద్యుత్ శాఖ నియమ నిబంధనల ప్రకారం గోవిందులు మృతిపై విచారణ జరిపిన అధికారులు ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్ తగిలి మృతి చెందినట్లు నిర్ధారించుకొని అతని కుటుంబానికి రాష్ట్ర విద్యుత్ శాఖ తరపున రూ.5 లక్షల రూపాయల పరిహారాన్ని మంజూరు చేశారు. మంగళవారం సాయంత్రం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో ఉండగా మృతుడు మరీదు గోవిందులు కుటుంబ సభ్యులైన అతని భార్య మరీదు వందన, కుమార్తె మరీదు ప్రణయ స్థానిక నాయకులతో కలిసి గౌరవ శాసనసభ్యులు యార్లగడ్డ వెంకట్రావును కలిసి తమ కుటుంబానికి అండగా నిలిచి పరిహారం అందే విధంగా కృషి చేసినందుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా యార్లగడ్డ వెంకట్రావు మాట్లాడుతూ కార్యకర్తలకు, అభిమానులకు ఎల్లప్పుడూ అండగా ఉంటానని వారికి ఏ కష్టం వచ్చినా తప్పకుండా సహాయ సహకారాలు అందిస్తామని భరోసా ఇచ్చారు. పార్టీ తరపున మరికొంత ఆర్థిక సహాయం అందే విధంగా కృషి చేస్తానని మృతుని కుటుంబ సభ్యులకు యార్లగడ్డ హామీ ఇచ్చారు.

# వరుసగా ఐదో సారి లోక్ సభ సబార్డినేట్ లేజిస్లేషన్ కమిటీ చైర్మన్ గా మచిలీపట్టణం ఎం పి బాలశౌరి



**మచిలీపట్నం, ఆకాంక్ష:** గత ప్రభుత్వ హయంలో నాలుగు సంవత్సరాలు లోక్ సభ సభార్డినేట్ లేజిస్లేషన్ కమిటీ చైర్మన్ గా పదవీ భాద్యతలు నిర్వహించిన మచిలీపట్టణం పార్లమెంట్ సభ్యులు వల్లభనేని బాలశౌరి గారికి, కూటమి ప్రభుత్వంలో మరోసారి కూడా చైర్మన్ పదవి వరించింది. లోక్ సభ సభార్డినేట్ లేజిస్లేషన్ కమిటీ చైర్మన్ గా ఎంతో సమర్ధవంతంగా పదవి బాధ్యతలు నిర్వహించి, అటు ఉన్నతాధికారులతోనూ, ఇటు కేంద్రం ప్రభుత్వంలోని పెద్దలతోను సత్సంభందాలు నెలకొల్పడంలో చూపించిన చాకచక్యం వారికీ మరోసారి ఈ చైర్మన్ పదవి దక్కేటట్లు చేసింది. గతంలో లోక్ సభ సబార్డినేట్ లేజిస్లేషన్ కమిటీ చైర్మన్ గా చాలా తక్కువ సమయంలో ఎక్కువ సమావేశాలు నిర్వహించిన ఘనత కూడా ఎం పి బాలశౌరి ఖాతాలో ఉండటం గమనార్హం.గత పదవీ కాలంలో 38 రకాల వివిధ సంస్థలతో సుమారుగా 80 పైగా సమావేశాలను నిర్వహించి వారి సమస్యల గురించి చర్చించడం జరిగింది. ఎంతో ఓర్పుతో, నేర్పుతో, కమిటీలో అందరి సభ్యుల సహకారం తీసుకుంటూ, కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థల యాజమాన్యాలతో ఎన్నో సమావేశాలు నిర్వహించి , అక్కడి సమస్యలను కూలంకషంగా అర్ధం చేసుకొని, తగిన పరిష్కార మార్గాలు వెదకడంలో ఎంతో ప్రతిభ కనపరచడం వలననే, మరొకమారు కూటమి ప్రభుత్వంలో అదే అధ్యక్ష పదవి వరించడం జరిగింది.మూడుసార్లు లోక్ సభ సభ్యునిగా ఎన్నికైన ఎంపి బాలశౌరి యొక్క సేవలను గుర్తించిన జనసేనాని శ్రీ పవన్ కళ్యాణ్ జనసేన పార్టీ లోక సభ ఫ్లోర్ లీడర్ గా నియమించడమే కాకుండా, ఇంకోసారి లోక్ సభ సబార్డినేట్ లేజిస్లేషన్ కమిటీ చైర్మన్ గా అవకాశం కల్పించినందుకు, ఇందుకు సహకారం అందించిన మన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కి, లోక్ సభ స్పీకర్ శ్రీ ఓం బిర్లా కు , కూటమి పార్టీ పెద్దలకు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలియచేయడం జరిగింది.ఈ పదవీకాలంలో కుడా కేంద్రరాష్ట్ర ప్రభుత్వాలకు అవసరమైనమేర శక్తివంచన లేకుండా పాటుపడతానని, కమిటీలోని అందరు గౌరవ సభ్యుల సలహాలు, సూచనలు తీసుకొని, వారి యొక్క అనుభవాన్ని ఉపయోగించుకొని లోక్ సభ సబార్డినేట్ లేజిస్లేషన్ కమిటీ మరింత సమర్ధవంతంగా పనిచేయడానికి తన వంతు కృషి చేస్తానని ఈ సందర్భంగా మచిలీపట్టణం పార్లమెంట్ సభ్యులు వల్లభనేని బాలశౌరి తెలిపారు.

# గన్నవరం ముఖచిత్రాన్ని మార్చే పనులు వేగవంతం చెయ్యండి:ఎమ్మెల్యే యార్లగడ్డ



**విజయవాడ, ఆకాంక్ష:** జాతీయ రహదారి డివైడర్లు, ఫుట్‌పాత్‌ల సుందరీకరణ పనులను మరింత వేగవంతం చేయాలని ప్రభుత్వ విప్, గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు అధికారులను కఠినంగా ఆదేశించారు. బుధవారం మధ్యాహ్నం విజయవాడలోని తన క్యాంప్ కార్యాలయంలో జరిగిన సమీక్ష సమావేశంలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు.వెంకట్రావు మాట్లాడుతూ, "గన్నవరం విమానాశ్రయం అమరావతికి ప్రధాన ద్వారం. ఇది రాష్ట్రానికి వచ్చే పారిశ్రామికవేత్తలు, విదేశీ అతిథులు, విఐపిలు మొదలైన వారికి తొలిగా చూసేటువంటి ప్రాంతం మరింత అందంగా, శుభ్రంగా ఉండాల్సిన అవసరం ఉంది," అని వివరించారు.డివైడర్లపై మొక్కలు లేని చోట్ల తక్షణమే మొక్కలు నాటాలని, ఫుట్‌పాత్‌లపై ఆకర్షణీయమైన కుండీలు ఏర్పాటు చేసి అందులో హరిత ముసుగు ఏర్పడేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. డివైడర్లపై సృజనాత్మక, రంగులద్దిన చిత్రలేఖనాలతో వీధి దృశ్యాన్ని మారుస్తూ ప్రజలకూ ఆనందాన్ని కలిగించేలా తీర్చిదిద్దాలని సూచించారు. "సౌందర్యంతో పాటు పర్యావరణ పరిరక్షణకూ ఇది ఓ భాగమవుతుంది. ప్రజల్లో కూడ గర్వాన్నీ, శుభ్రత పట్ల బాధ్యతనూ కలిగించేలా ఉండాలి," అని ఎమ్మెల్యే పేర్కొన్నారు.ఈ సమావేశంలో ఎన్‌టిఆర్ జిల్లా డిపివో, అమరావతి డెవలప్‌మెంట్ కార్పొరేషన్ అధికారులు, ఇతర సంబంధిత శాఖల ప్రతినిధులు పాల్గొన్నారు.



# టీడీపీ నేత కుటుంబానికి ఎమ్మెల్యే పరామర్శ

**చల్లపల్లి, ఆకాంక్ష:** చల్లపల్లిలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు రావి వేణుగోపాలకృష్ణ ఇటీవల మృతి చెందారు. వారి కుటుంబ సభ్యులను ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ బుధవారం మధ్యాహ్నం పరామర్శించారు. చల్లపల్లిలోని నారాయణరావు నగర్ ఎదురుగా ఉన్న అపార్ట్మెంటులో రావి వేణుగోపాలకృష్ణ చిత్రపటానికి నివాళులు అర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించి, వేణుగోపాలకృష్ణ మృతి పట్ల ప్రగాఢ సంతాపం, కుటుంబ సభ్యులకు సానుభూతి తెలిపారు. వేణుగోపాలకృష్ణ బావ, ప్రముఖ న్యాయవాది యలమంచిలి సుబ్బారావును పరామర్శించారు.ఆయన వెంట టీడీపీ సీనియర్ నాయకులు సజ్జా చలపతిరావు, టీడీపీ మండల అధ్యక్షులు మోర్ల రాంబాబు, ఎంపీపీ కోట విజయ రాధిక, ఎంపీటీసీ సభ్యులు మాలెంపాటి శ్రీనివాసరావు, మండల కో ఆప్షన్ సభ్యులు షేక్ నబీఘోరీ, జనసేన టౌన్ అధ్యక్షులు బొందలపాటి వీరబాబు, టీడీపీ నాయకులు పిచ్చేశ్వరరావు (మునసబు), బత్తుల ప్రసాద్, రావి రాజేశ్వరరావు (రాజు), నరేష్, డేవిడ్, జనసేన నాయకులు యడ్లపల్లి బుజ్జి తదితరులు ఉన్నారు.

# రాష్ట్ర ప్రభుత్వం పశు పోషకులకు విశేష ప్రోత్సాహం అందిస్తోంది:.అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్

**సబ్సిడీ పశువుల దాణా పంపిణీ ప్రారంభించిన ఎమ్మెల్యే**




**చల్లపల్లి, ఆకాంక్ష:** రాష్ట్ర ప్రభుత్వం పశు పోషకులకు విశేష ప్రోత్సాహం అందిస్తోందని అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ తెలిపారు. బుధవారం చల్లపల్లి మండల పరిషత్ కార్యాలయంలో పశు పోషకులకు యాభై శాతం సబ్సిడీపై సమీకృత దాణా పంపిణీని ఎమ్మెల్యే ప్రారంభించారు. రూ.1,110 విలువ కలిగిన యాభై కిలోల దాణాను రూ.555కే అందిస్తున్నట్లు తెలిపారు. కూటమి ప్రభుత్వం జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా పశు పోషకుల కోసం సబ్సిడీపై పశువుల కోసం గోకులాలు, నీటి తొట్టెలు నిర్మించినట్లు తెలిపారు. వ్యవసాయ అనుబంధ రంగమైన పశు పోషణను ప్రోత్సహించేందుకు కూటమి ప్రభుత్వం విశేష కృషి చేస్తోందన్నారు. వ్యవసాయ ఆధారిత నియోజకవర్గం కావటంతో ఈ ప్రాంతంలో రైతులకు అండగా నిలిచేందుకు ప్రభుత్వం ఏర్పడిన వెంటనే పంట కాలువలు, డ్రైనేజీలు మరమ్మత్తులు చేయించినట్లు తెలిపారు. రైతులు వ్యవసాయంతో అనుబంధ రంగమైన పశు పోషణపై ఆసక్తి పెంచుకోవాలని, ఇతర రాష్ట్రాల నుంచి అత్యధిక పాల దిగుబడి ఇచ్చే గేదెలను తెచ్చుకోవాలని సూచించారు. తాను ఉమ్మడి రాష్ట్ర పశు సంవర్ధక శాఖ మంత్రిగా ఉన్న సమయంలో పశు క్రాంతి పథకం ప్రవేశపెట్టి రాష్ట్రానికి హర్యానా గేదెలు రప్పించి పాల దిగుబడి పెంచినట్లు తెలిపారు. నాణ్యమైన గేదెల పోషణ ద్వారా పాల దిగుబడి పెంచుకోవటం ద్వారా పశు పోషకులు ఆర్థిక పరిపుష్టి సాధించటంతో పాటు గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బలోపేతానికి బాటలు వేయాలని కోరారు. చల్లపల్లి సబ్ డివిజన్ పశు సంవర్ధక శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ నల్లూరి వెంకట భార్గవ మాట్లాడుతూ భారత్ పశు ధన్ యాప్ లో నమోదై, తెల్ల రేషన్ కార్డు కలిగిన పశు పోషకులకు మాత్రమే ఈ దాణా సబ్సిడీ లభిస్తుందని తెలిపారు. చల్లపల్లి మండలంలో జనరల్ కేటగిరికి పది వేల కిలోలు, ఎస్సీ కేటగిరికి 6,300 కిలోలు కేటాయించినట్లు తెలిపారు. మోపిదేవి మండలంలో జనరల్ కేటగిరికి తొమ్మిది వేల కిలోలు, ఎస్సీ కేటగిరికి 6,450 కిలోలు కేటాయించినట్లు వివరించారు. సబ్సిడీ దాణా అవసరమైన పశు పోషకులు రైతు సేవా కేంద్రాల్లో లేక పశు వైద్యాధికారి వద్ద పేర్లు నమోదు చేయించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఎంపీపీ కోట విజయ రాధిక, వైస్ ఎంపీపీ మోర్ల రాంబాబు, టీడీపీ సీనియర్ నాయకులు సజ్జా చలపతిరావు, ఎంపీటీసీ సభ్యులు మాలెంపాటి శ్రీనివాసరావు, మండల కో-ఆప్షన్ సభ్యులు షేక్ నబీఘోరీ, టీడీపీ నాయకులు రావి చంద్రశేఖర్ (చిట్టి), డాక్టర్ మనోజ్, డాక్టర్ నందకిషోర్, జనసేన టౌన్ అధ్యక్షులు బొందలపాటి వీరబాబు, గోళ్ళ ప్రసాద్, పశు సంవర్ధక శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

# పిల్లల బంగారు భవిష్యత్ తల్లిదండ్రుల చేతిలో ఉంటుంది



**నాగారం, తుంగతుర్తి మే 14( ఆకాంక్ష ప్రతినిధి) :** పిల్లల బంగారు భవిష్యత్ వారి తల్లిదండ్రుల చేతిలో ఉందని నాగారం సర్కిల్ సీఐ రఘువీర్ రెడ్డి అన్నారు. బుధవారం రాత్రి సూర్యాపేట జిల్లా నాగారం మండలం ఫణిగిరి గ్రామంలో జిల్లా ఎస్పీ పెద్దపల్లి నరసింహ ఆదేశాల మేరకు ప్రజా భరోసా కార్యక్రమంలో భాగంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వారు పాల్గొని మాట్లాడారు. ఈసందర్భంగా యువత గంజాయి, బెట్టింగ్స్ భారిన పడకుండా ఉండాలని, అందుకు తల్లిదండ్రులు అప్రమత్తంగా ఉండాలన్నారు. అలాగే పలు చట్టాలపై అవగాహన పెంచుకోవాలని, సోషల్ మీడియాకు దూరంగా ఉంటూ చదువులో పుస్తకాలపై ఆశక్తి పెంపొందించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ ఐలయ్య , స్టేషన్ సిబ్బంది, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# డాలర్ హిల్స్ కాలనీలో పర్యటించిన హైడ్రా కమిషనర్ రంగనాథ్



**ఆకాంక్ష ,మే 14 (రాజేంద్రనగర్ ప్రతినిధి):** మణికొండ మున్సిపాలిటీ పరిధిలోని డాలర్ హిల్స్ కాలనీలో స్థానికుల ఫిర్యాధు మేరకు హైడ్రా కమిషనర్ రంగనాథ్ బుధవారం పర్యటించారు.పార్కు స్థలం లో నిర్మాణాలు జరుగుతున్నాయని డాలర్ హిల్స్ కాలనీవాసులు హైడ్రా కార్యాలయంలో ఫిర్యాదు చేసిన నేపథ్యంలో ఆయన ఈ కాలనీలో పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన పార్కు స్థలం కబ్జాయిన ప్రాంతాన్ని సందర్శించారు.అనంతరం నిర్మాణదారులు మాట్లాడుతూ పార్కు స్థలం తాము కొనుగోలు చేయలేదని, డబ్బులు పెట్టి ల్యాండ్ కొనుగోలు చేసి ప్రభుత్వ అనుమతులు పొంది నిర్మాణాలు చేపడుతున్నట్లు తెలిపారు. ఇరువర్గాల వాదనలు విన్న హైడ్రా కమీషనర్ రంగనాథ్ ఇరు వర్గాల మధ్య ఉన్న డాక్యుమెంట్స్ పరిశీలించి, మీటింగ్ ఏర్పాటు చేసి అనంతరం సమస్యను పరిష్కరిస్తామని తెలిపారు.

# దేశాల భూపాల్ ను సన్మానించిన ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు శంకర్ రావు మాదిగ



**ఆకాంక్ష ,మే 14 (రాజేంద్రనగర్ ప్రతినిధి):** రాష్ట్ర సమాచార హక్కు చట్టం కమిషన్ కమిటీ కమిషనర్ గా నియమితులైన అడ్వకేట్ దేశాల భూపాల్ ను ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు శంకర్ రావు మాదిగ, సీనియర్ జర్నలిస్టు అప్ప రెడ్డిగూడెం భీమయ్య, బాలసుబ్రమణ్యం శ్రీకాంత్, ఎన్. ఆంజనేయులు కలిసి ఘనంగా సత్కరించారు.రాష్ట్ర సమాచార హక్కు చట్టం కమిషన్ కమిటీలో రాజేంద్రనగర్ కు చెందిన మా చిరకాల మిత్రులు అడ్వకేట్ దేశాల భూపాల్ కి కమిషనర్ నియమించినందుకు స్నేహితులు, జర్నలిస్టు అందరు మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు.

# సీనియర్ పాత్రికేయుడీ కుటుంబాన్ని పరామర్శ.



**ఆకాంక్ష, మే 14, ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా బ్యూరో/ మిడ్జిల్ :** సాక్షి రిపోర్టర్ తిరుపతి కుటుంబాన్ని కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్ పరామర్శించారు. జర్నలిస్ట్ తిరుపతి తండ్రి ఈ నెల 7న పరమపదించిన విషయం తెలిసిందే. దీంతో మారేపల్లి అంజయ్య చిత్ర పటానికి ఆయన పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. తిరుపతి స్వగ్రామంలో అయన తో పాటు నాయకులు, వివిధ పత్రిక విలేకర్లు పరామర్శించి కుటుంబానికి ధైర్యాన్ని అందించారు. ఆయన మృతి తిరుపతి కుటుంబానికి తీరని లోటని అన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ ఎస్సీ సెల్ అధ్యక్షుడు బుర్రి యాదగిరి, ముద్దం వెంకట్, సీనియర్ జర్నలిస్టులు రామడుగు వెంకట్, తిరుపతి, మాచుకూరి రమేష్, మన తెలంగాణ రిపోర్టర్ శ్రీనివాస్, చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# రెండు ఇసుక ట్రాక్టర్ల పట్టివేత.

**ఆకాంక్ష, మే 14, ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా బ్యూరో/ మిడ్జిల్:** ఎలాంటి అనుమతులు లేకుండా ఇసుక రవాణా చేస్తున్న రెండు ట్రాక్టర్లను పట్టుకుని కేసు నమోదు చేశామని ఎస్సై శివనాగేశ్వర్ నాయుడు తెలిపారు. మండలంలోని మిడ్జిల్, కొత్తూరు గ్రామాల మధ్యలోని దుందుభివాగు నుంచి బోయిన్పల్లి, రాంరెడ్డిపల్లి గ్రామాలకు అక్రమంగా ఇసుక తరలిస్తున్నరన్న సమాచారం మేరకు పోలీసులు దాడులు చేశామన్నారు. కొత్తూరు గ్రామానికి చెందిన రెండు ట్రాక్టర్లను పట్టుకొని మిడ్జిల్ పోలీస్ స్టేషన్ కు తరలించామని తెలిపారు.

# ధాన్యం కొనుగోళ్లను వేగవంతం చేయాలి.

## రైతులు ఇబ్బంది పడకుండా చూడాలి.
## సివిల్ సప్లై డిఎంకు ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి ఆదేశాలు.



**ఆకాంక్ష, మే 14, ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా బ్యూరో/ మిడ్జిల్ :** జడ్చర్ల నియోజకవర్గ పరిధిలోని వివిధ మండలాల్లో ధాన్యం కొనుగోళ్లను వేగవంతం చేయాలని జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి రవి నాయక్ ను జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్ రెడ్డి కోరారు. నియోజకవర్గంలోని కొన్ని మండలాలలో ధాన్యం కొనుగోళ్లు సక్రమంగా జరగడంలేదనే ఫిర్యాదులు తన దృష్టికి వచ్చాయన్నారు. బుధవారం సాయంత్రం ఈ విషయం గురించి ఎమ్మెల్యే సివిల్ సప్లై డీఎంతో ఫోన్ లో మాట్లాడారు. అన్ని మండలాల్లో ధాన్యం కొనుగోళ్లను వేగవంతం చేయాలని, రైతులు ఇబ్బంది పడకుండా చూడాలని ఎమ్మెల్యే ఆదేశించారు. ఈ మేరకు చర్యలు తీసుకుంటామని, అన్ని ప్రాంతాల్లోనూ ధాన్యం కొనుగోళ్ళను వేగవంతం చేస్తామని సివిల్ సప్లై డిఎం రవి నాయక్ ఎమ్మెల్యేకు హామీ ఇచ్చారు.

# చిరు వ్యాపారుల షాపులను కూల్చివేసిన అధికారులు.



**ఆకాంక్ష, మే 14, ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా బ్యూరో/మిడ్జిల్:** నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలో రోడ్డు పక్కన ఉన్న చిరు వ్యాపారుల షాపులను కూల్చివేయడం ఎంత వరకు సమంజసమని అధికారులను చిరు వ్యాపారులు నిలదీశారు. భారీ పోలీసు బందోబస్తు నడుమ ఎన్నో ఏళ్లుగా ఉన్న షాపులను అధికారులు కూల్చివేశారు. విదేశీ పర్యటనకు కాంగ్రెస్ ఎమ్మెల్యే రాజేష్ రెడ్డి వెళ్ళిన తరువాతనే పథకం ప్రకారం కూల్చివేసి, తమ పొట్ట కొడుతున్నారంటూ చిరు వ్యాపారుల ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మాకు న్యాయం జరిగే వరకు పోరాడుతామని హెచ్చరించారు.

# నాలుగు లేబర్ కోడ్ ల రద్దుకై జరిగే సమ్మెలో పాల్గొనండి



**రామగిరి (ఆకాంక్ష న్యూస్) :** మే 20 వ తేదీన జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయాలని ఆర్జీ-3 జీఎం ఎన్ సుధాకర్ రావు, ఏఎల్ పి జి ఎం నాగేశ్వరరావు, ఓసీపీ-1 పిఒ జె రాజశేఖర్,ఓసీపీ-2 పిఓ వెంకటరమణ, ఎస్ఎంఎస్ ప్లాంట్ మేనేజర్ సర్వ నందు, అర్జీ-3 డీజీఎం పర్సనల్ సుదర్శన్ కు సింగరేణి కాలరీస్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ (ఐ ఎఫ్ టీ యు) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఏ. వెంకన్న సమ్మె నోటీసులను అందజేశారు. ఈ సందర్భంగా ఎస్ సి సి డబ్ల్యూ యు (ఐ ఎఫ్ టీ యు) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఏ వెంకన్న.. మాట్లాడుతూ ...కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం ఎన్నో పోరాటాలు చేసి సాధించుకున్న కార్మిక చట్టాలను నాలుగు కోడ్ లుగా కుదించి కార్మికులను కట్టు బానిసలుగా చేసే నాలుగు లేబర్ కోడ్ ల రద్దుకై మే 20న జరిగే సమ్మెలో కాంట్రాక్టు కార్మికులు పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో కే మోహన్, నాగరాజు, రవి, రాజు, అశోక్, సింగర్ రవీందర్. తదితరులు పాల్గొన్నారు.

# వీధి వ్యాపారస్తుల సర్వే ప్రారంభం......



**విజయవాడ, ఆకాంక్ష:** తాజాగా జరిగిన స్ట్రీట్ వెడ్డింగ్ కమిటీ సమావేశంలో తీసుకున్న నిర్ణయాల్లో భాగంగా వీధి వ్యాపారస్తుల సర్వేను మంగళవారం నుండి నిర్వహిస్తున్నారని విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యాన చంద్ర అన్నారు.ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ 2018 సర్వే ప్రకారం 17,282 వీధి వ్యాపారస్తుల ఉన్నారని, 2025 వారిలో ఇంకా ఎంతమంది వీధి వ్యాపారస్తులుగా ఉంటున్నారు, వారు కాకుండా ఇంకా కొత్తవారు ఎవరైనా విధుల్లో వ్యాపారం చేస్తున్నారా వంటి అంశాలను 286 సచివాలయాల పరిధిలో ఉన్న 286 వెల్ఫేర్ సెక్రెటరీస్ ఎన్యూమరేటర్స్ గా, ఆరు సూపర్వైజర్ల ఆధ్వర్యంలో, 3 జోనల్ కమిషనర్ల పర్యవేక్షణలో సర్వే ను వెండర్ కనెక్టర్ యాప్ ద్వారా చేస్తున్నారని తెలిపారు.వివిధ విధి వ్యాపారస్తుల అసోసియేషన్ సభ్యులకు, ప్రజా ప్రతినిధులకు, ఆర్పీలకు, డ్వాక్రా సంఘాలకు, వీధి వ్యాపారస్తుల సర్వే గురించి సమాచారం అందించారని, నగర పరిధిలో గల అన్ని వీధి వ్యాపారస్తుల సర్వే ముగిసిన తదుపరి గుర్తింపు కార్డులు జారీ చేస్తారని తెలిపారు.ఈ సర్వేలో భాగంగా వీధి వ్యాపారస్తులకు 45 అంశాలతో కూడిన నివేదికను సేకరిస్తారని, వారికి వారి కుటుంబ సభ్యులకు విధి వ్యాపారంతోనే జీవనోపాధి ఉందన్న ధ్రువీకరణ పత్రం సర్వేలో భాగమని తెలిపారు. తద్వారా అసలైన వీధి వ్యాపారస్తులకు ఎటువంటి అన్యాయం జరగకుండా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.ఈ సర్వేను త్వరలోనే పూర్తి చేసి విజయవాడ నగరపాలక సంస్థ పరిధిలో గల వీధి వ్యాపారస్తులు ఎంతమంది ఉన్నారో తెలుసుకొని వరిలో ఎంతమందికి గుర్తింపు కార్డులు ఉన్నాయి, ఇంకా ఎంతమందికి గుర్తింపు కార్డులు రావాల్సిన ఉన్నాయి, వంటి అంశాలను క్షుణ్ణంగా పరిశీలించి లేనివారికి గుర్తింపు కార్డులను కల్పిస్తామని తెలిపారు.

# ఎమ్మెల్యే ఏలూరి చొరవ...

# ఉద్యాన రైతులకు అధునాతన సాగు

- ఏలూరి కృషితో ఆయిల్ ఫామ్ సాగుకు ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్
- ప్రభుత్వం వ్యవసాయ మంత్రికి పలుమార్లు విన్నవించిన ఎమ్మెల్యే ఏలూరి
- మార్టూరు మండలంలో 250 ఎకరాలలో ఆయిల్ ఫామ్ సాగు
- ఉచితంగా ఆయిల్ ఫామ్ మొక్కల పంపిణీ
- ఆనందం వ్యక్తం చేస్తున్న అన్నదాతలు



**మార్టూరు, ఆకాంక్ష:** ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు నియోజకవర్గం లోని మార్టూరు మండల ఉద్యాన రైతులు వినూత్న సాగుకు మారలేలా ఎన్నడూ లేని విధంగా ప్రభుత్వం నుంచి పామాయిల్ సాగు చేపట్టేందుకు ప్రత్యేక దృష్టి సారించడంతో మార్టూరు మండల రైతాంగం 250 హెక్టార్లలో పామాయిల్ సాగు ఉద్యాన శాఖ గ్రీన్ సిగ్నల్ వెలువరించింది. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వం జీవో విడుదల చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. అందులో భాగంగా ప్రభుత్వం రైతులు ఫస్ట్ ఫేస్ కింద సాగు చేసే ఈ 250 ఎకరాలకు సరిపడా మొక్కలను అజంతా సోయా సీడ్స్ లిమిటెడ్ సమకూర్చనుంది. ఒక హెక్టార్కు రూ.20 వేల విలువచేసే 150 మొక్కలను ఉచితంగా పంపిణీ చేయనుంది. అంతేకాక నాలుగేళ్ల పాటు ఏడాదికి రూ.5250 చొప్పున హెక్టార్కు మెయింటెనెన్స్ కింద పెట్టుబడి అందజేసేలా కూటమి ప్రభుత్వం ఉద్యాన శాఖకు అనుసంధానించింది. ఎమ్మెల్యే ఏలూరి వ్యవసాయ రంగంపై ఉన్న మక్కువతో మార్టూరు, బల్లికురవ మండలాల్లోని ఉద్యాన రైతులను ఆధునిక సాగుకు వైపు ప్రత్యేక శ్రద్ధ కనబరిచి ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడంతో ఉద్యాన శాఖ ద్వారా ఆయిల్ ఫామ్ సాగుకు మన ప్రాంతము అణువుగా మారనుంది. అంతేకాక ఇంపోర్టెడ్ మొక్కలు సాగు చేసే ఆయిల్ ఫామ్ రైతులకు మొక్కలు కొనుగోలు కోసం నూరు శాతం రాయితీగా రూ.29 వేలు అందజేయనున్నారు. ఇప్పటికే కూటమి ప్రభుత్వం మార్టూరు మండలంలో ఆయిల్ ఫామ్ సాగుకు 250 ఎకరాల్లో గ్రీన్ సిగ్నల్ ఇవ్వడం అన్నదాతల్లో ఆనందం తాండవిస్తోంది.

### ఎమ్మెల్యే ఏలూరి ప్రత్యేక కృషి...

అన్నదాతలు సాగును లాభ సాటిగా మార్చాలని ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు ప్రతినిత్యం వినూత్న ఆలోచనలకు శ్రీకారం చుడతారు. దీనిలో భాగంగా రైతులు కొత్త సాగు వైపు నడిపేందుకు రైతుల్లో చైతన్యం నింపుతున్నారు. గతంలో బొప్పాయి సాగుకు శ్రీకారం చుట్టి రైతులందరూ లాభాలు అర్జించేలా వినూత్న పద్ధతులు పాటించి రైతులకు ఆదర్శంగా నిలిచారు. తాజాగా కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి రాష్ట్ర ప్రభుత్వం, వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడు తో మార్టూరు బల్లికురవ మండలాల్లో ఆయిల్ ఫామ్ సాగుకు సహకారం అందించాలని కోరారు. వ్యవసాయ శాఖకు పలుమార్లు లేఖలు సైతం రాశారు. ఎమ్మెల్యే ఏలూరి విజ్ఞప్తి మేరకు మార్టూరు మండలంలో 100 హెక్టార్లలో ఆయిల్ ఫామ్ సాగుకు ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది రైతుల్లో ఆనందం వెల్లివిరుస్తుంది. ఎమ్మెల్యే ఏలూరికి రైతన్నలు కృతజ్ఞతలు తెలియజేస్తున్నారు.



# మంగినపూడి బీచ్ ఉత్సవాలను నిర్వహించుటకు ఏర్పాట్లు వేగవంతంగా పూర్తి చేయాలి:మంత్రి కొల్లు రవీంద్ర





**మచిలీపట్నం, ఆకాంక్ష:** వచ్చే జూన్ మాసం మొదటి వారంలో 4 రోజులపాటు మసులా ఫెస్ట్ పేరుతో మంగినపూడి బీచ్ ఉత్సవాలను నిర్వహించుటకు వీలుగా అన్ని ఏర్పాట్లు వేగవంతంగా పూర్తి చేయాలని రాష్ట్ర గనులు భూగర్భవనరులు ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర అధికారులను ఆదేశించారు. బుధవారం ఉదయం మంత్రి మంగినపూడి బీచ్ సందర్శించి అక్కడ జరుగుతున్న పలు ఏర్పాట్లను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు.తొలుత ప్రవేశ మార్గంలో ఫిలిం ఆర్ట్ డైరెక్టర్ రమణ వంక ఏర్పాటు చేస్తున్న స్వాగత తోరణాలను మంత్రి పరిశీలించారు. మంత్రి స్వయంగా తోరణాల వెల్డింగ్ పనులను చేసి అందరిని ఆశ్చర్యపరిచారు. తదుపరి మంత్రి అక్కడ ధర్మాకోల్ తో తయారు చేస్తున్న గౌతమ బుద్ధుడు, ఆక్టోపస్, డాల్ఫిన్, ఎంద్రకాయ, నక్షత్ర చేప, వివిధ రకాల చేపలు, తాబేలు, శంఖము, తదితర సముద్ర జీవులు, పాండురంగ స్వామి ఆకారాలతో బొమ్మలను పరిశీలించారు.వచ్చే జూన్ మొదటి వారం ముసులా ఫెస్ట్ నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని మంత్రి అధికారులను, ఫిలిం ఆర్ట్ డైరెక్టర్ ను ఆదేశించారు.బీచ్ లో ప్రధాన రహదారి వెడల్పు చేసి మధ్యలో ఒక కూడలి ఏర్పాటు చేసి అక్కడి నుండి హెలిపాడ్ వరకు రహదారి నిర్మించాలని సూచించారు.అనంతరం మంత్రి మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ వచ్చే జూన్ నెల మొదటి వారంలో మసులా ఫెస్ట్ పేరుతో మంగినపూడి బీచ్ ఉత్సవాలను నిర్వహించేందుకు సన్నాహాలు చేస్తున్నామన్నారు. బీచ్ ఉత్సవాలను ఆకర్షణీయంగా తీర్చిదిద్దేందుకు ఫిలిం ఆర్ట్ డైరెక్టర్ రమణ వంకను పిలిపించామని, వారి ఆధ్వర్యంలో అమరావతికి ముఖద్వారంగా ఉండేలా ప్రవేశ మార్గంలో స్వాగత తోరణాలు, అసెంబ్లీ టవర్ తలపించే విధంగా రూపాలను ఏర్పాటు చేస్తున్నామన్నారు చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయే విధంగా అత్యద్భుతమైన పర్యాటక ప్రాంతంగా మచిలీపట్నం బీచ్ ను తీర్చిదిద్దుతామన్నారు. మన రాష్ట్రం తో పాటు చుట్టుపక్కల పరిసరాల సంస్కృతి సాంప్రదాయాలు ప్రతిబింబించే విధంగా కలంకారి, బందరు లడ్డు, హల్వా, బంగారు నగలు, డాల్ఫిన్, వివిధ రకాల చేపల ఆకృతులతో ధర్మాకోల్ బొమ్మలు రూపొందిస్తున్నామన్నారు. ఈ ఉత్సవాల్లో భాగంగా జాతీయ క్రీడలైన బీచ్ కబడ్డీ, కయా కింగ్ జల క్రీడలు కూడా నిర్వహిస్తామన్నారు.ఈ క్రీడల్లో 2,000 మందికి పైగా క్రీడాకారులు పాల్గొంటున్నారన్నారు. ఇవి కాక ప్రత్యేక ఆకర్షణగా నిలిచే పారా గ్లైడింగ్, హెలికాప్టర్ రైడింగ్, నీటిలో నడిపే స్కూటర్లు, నీటిలో గ్లైడింగ్, స్కోవ డైవింగ్, మోటార్ స్పీడ్ బోట్లు తదితర సాహస క్రీడలు కూడా ఉంటాయన్నారు. అంతేకాకుండా ఉల్లాసం కోసం జెయింట్ వీల్స్, రకరకాల పూల ప్రదర్శన, మ్యూజికల్ ఫౌంటెన్ కూడా ఏర్పాటు చేస్తున్నామన్నారు.వివిధ రకాల రుచికరమైన వంటకాల శాలలు కూడా ఏర్పాటు చేస్తున్నామన్నారు.ఉత్సవాలకు వచ్చే పర్యాటకులకు వినోదం కోసం అనేక సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తామని, ముఖ్యంగా ప్రముఖ సినీ కళాకారులు, సంగీత దర్శకులతో సంగీత విభావరి నిర్వహిస్తామన్నారు.ఈ ఉత్సవాల్లో పాల్గొనాలని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడును, కేంద్ర పర్యాటక శాఖ మంత్రిని ఆహ్వానిస్తున్నామన్నారు.కేంద్ర ప్రభుత్వ స్వదేశీ దర్శన్ పథకం కింద 100 నుంచి 150 కోట్ల రూపాయలు రానున్నాయని, ఇందుకోసం ప్రతిపాదనలు పంపడం జరిగిందన్నారు. దీని ఆధారంగా చేసుకుని పలు రకాల రిసార్టులు, హోటల్లు నెలకొల్పుటకు 800 నుంచి 1000 కోట్ల రూపాయల వరకు పెట్టుబడులు పెట్టే అవకాశం ఉందన్నారు.విజయవాడతోపాటు రాష్ట్ర రాజధాని అమరావతికి ముఖద్వారంగా ఉండటమే కాకుండా హైదరాబాదుకు అత్యంత సమీపంలో మంగినపూడి బీచ్ ఉందని, ఈ బీచ్ అభివృద్ధికి మెండుగా ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామన్నారు. ఈ ఉత్సవాల్లో అందరూ పాల్గొని జయప్రదం చేయాలని కోరుతున్నామన్నారు.ఇదివరకు 2018లో మంగినపూడి బీచ్ ఉత్సవాలను మూడు రోజులపాటు నిర్వహించామని, 10 లక్షల మందికి పైగా ప్రజలు పాల్గొన్నారన్నారు.గత అనుభవాలను దృష్టిలో ఉంచుకొని పోలీసు రెవెన్యూ పర్యాటక అధికారులతో సమన్వయం చేసుకొని ఎంతమంది వచ్చినా రాకపోకలకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా ప్రణాళిక బద్ధంగా ఏర్పాట్లు చేస్తున్నామన్నారు.ఈ పర్యటనలో మంత్రి వెంట మచిలీపట్నం ఆర్డిఓ కే స్వాతి, మచిలీపట్నం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కుంచె నాని, వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ గోపు సత్యనారాయణ, జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ గొర్రెపాటి గోపీచంద్, తహసీల్దారులు హరినాదు, నాగభూషణం, సీఐ ఏసుబాబు, విద్యుత్ శాఖ డి ఈ రామకృష్ణ, రహదారులు భవనాల శాఖ డి ఈ సంగీత, తదితర అధికారులు అధికారులు పాల్గొన్నారు.

# పల్నాడు అభివృద్ధిలో అధికారుల పాత్ర కీలకము:మ్మెల్యే జూలకంటి బ్రహ్మానంద రెడ్డి.

**మాచర్ల, ఆకాంక్ష:** కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నుంచి వచ్చే నిధులను పూర్తి స్థాయిలో సద్వినియోగపర్చు కోవాలంటే అధికారుల సహకారం ఉండాలని బ్రహ్మానందరెడ్డి అన్నారు. కేంద్ర ప్రాయోజిత పథకాలు, ప్రాజెక్టుల అమలు, పురోగతి, మౌలిక సదుపాయాల కల్పనలో 20 సూత్రల అమలు తీరుపై, బుధవారం పల్నాడు జిల్లా కలెక్టరేట్ లో నిర్వహించిన జిల్లా స్థాయి అధికారుల సమీక్ష సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నుంచి వచ్చే నిధులను పూర్తి స్థాయిలో సద్వినియోగ పర్చుకోవాలంటే అధికారుల సహకారం ఉండాలని ఈ సందర్భంగా ఆయన కోరారు. అభివృద్ధి, సంక్షేమాలను సమర్థవంతంగా అమలు పరిచినప్పుడే కూటమి ప్రభుత్వం అనుకున్న లక్ష్యాన్ని చేరుకోవచ్చునని ఆకాంక్షించారు. వ్యవసాయ, పశు సంవర్ధక, డ్వామా, డీ ఆర్ డి ఏ, ఆర్.డబ్ల్యూ.ఎస్, పీఆర్, గృహ నిర్మాణ, నైపుణ్యాభివృద్ధి సంస్థ, విద్యుత్, పబ్లిక్ హెల్త్, మెప్మా, పర్యటక రంగాలు ప్రాంతాల అభివృద్ధిలో క్రియాశీలక పాత్ర పోషిస్తేనే వెనుకబడిన పల్నాడు ప్రాంతం అనతికాలంలోనే ఉన్నతి సాధిస్తోందని



ఆయన వెల్లడించారు. ఈ కార్యక్రమం లో జిల్లా కలెక్టర్ అరుణ్ బాబు, 20 సూత్రాల అమలు కమిటీ చైర్మన్ లంకా దినకర్, ఏపీ గ్రంథాలయ పరిషత్ చైర్మన్ గోనుగుంట్ల కోటేశ్వర రావు, హస్తకళల అభివృద్ధి సంస్థ చైర్పర్సన్ చేర్రెడ్డి మంజూల రెడ్డి, నాయి బ్రాహ్మణ కార్పొరేషన్ స్టేట్ డైరెక్టర్ మద్దిరాల గంగాధర్ పాల్గొన్నారు.

ఆకాంక్ష
తెలుగు డైలీ దినపత్రిక
గురువారం 15 - 05 - 2025
ఆకాంక్ష ఆంధ్రప్రదేశ్ & తెలంగాణ
TG

## సీబీఎస్ఈ పదవ తరగతి పరీక్ష ఫలితాలలో జైన్ పాఠశాల విద్యార్థుల అద్భుతమైన ప్రతిభ



**తనకల్లు, ఆకాంక్ష:** దేశ వ్యాప్తంగా 2024-25 సీబీఎస్ఈ పదవ తరగతి పరీక్ష ఫలితాలు నేడు విడుదల చేయడం జరిగింది ఈ పదవ తరగతి పరీక్ష ఫలితాలలో స్థానిక బేరుపల్లి యందు ఉన్న జైన్ సీబీఎస్ఈ పాఠశాల యందు 10వ తరగతి పరీక్ష ఫలితాలలో భవిత 462/500, షగుఫ్తా సుల్తానా454/500,సారా కౌసర్ 446/500,హర్షద్ 438/500,లాస్యప్రియ 435/500 ఇలా 100% అద్భుతమైన ఫలితాలను మొదటి సంవత్సరం లోనే ఇంతటి ఫలితాలను అందించిన విద్యార్థులకు పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు ఉమామహేశ్వర్, పాఠశాల సి. ఓ.ఓ.సాగర్ అభినందనలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లితండ్రులు విద్యార్థులకు అభినందనలు తెలియజేసారు.

## పేకాట రాయుళ్ళు అరెస్ట్



**తనకల్లు, ఆకాంక్ష:** తనకల్లు మండల పరిధిలో ని గొల్లవారి పల్లి రాబడిన సమాచారం మేరకు తనకల్లు ఎస్ఐ మరియు వారి సిబ్బంది తనకల్లు మండలం గొల్లవారిపల్లి గ్రామ శివారులలో పేకాట ఆడుతున్న ఆరుగురుని అరెస్ట్ చేసి వారి వద్ద నుంచి 51620 రూపాయలు స్వాధీనం చేసుకుని వారిపై కేసు నమోదు చేయడమైనది ఎస్సై గోపీనాథ్ తెలిపారు.

## సీఎం సహాయ నిధి చెక్కును అంజేసినతెలుగు యువత అధ్యక్షులు కావడి ప్రవీణ్ కుమార్



**తనకల్లు, ఆకాంక్ష:** తనకల్లు మండలం కోటపల్లి గ్రామానికి చెందిన లక్ష్మీ నారాయణ నాయక్ ముఖ్యమంత్రి సహాయనిధి అప్లై చేసుకోగా మంజూరు అయిన 25584/- రూ చెక్కును అందజేసిన తనకల్లు మండల తెలుగు యువత అధ్యక్షులు కావడి ప్రవీణ్ కుమార్,పట్టణ మైనార్టీ నాయకులు నాయకులు బాబ్ ల్లు పాల్గొన్నారు.

## సమస్యలను పరిష్కరిద్దాం..... మున్సిపల్ చైర్మన్ మదార్ సాహెబ్



**మాచర్ల, ఆకాంక్ష:** పల్నాడు జిల్లా మాచర్ల మున్సిపాలిటీ పరిధిలోని వార్డుల్లో ఉన్న సమస్యలను గుర్తించి తన దృష్టికి తీసుకొస్తే ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి ఆదేశాల మేరకు పూర్తిస్థాయిలో పరిష్కరిస్తామని మున్సిపల్ చైర్మన్ షేక్ మదార్ సాహెబ్ పేర్కొన్నారు. బుధవారం మున్సిపల్ ఛాంబర్ నందు 20వ వార్డుకు చెందిన టీడీపీ నాయకులు, డప్పు కళాకారులు నూతనంగా ఎన్నికైన చైర్మన్ మదార్ ను కలిసి, ఘనంగా సన్మానించారు. అలానే వార్డులోని సమస్యలను విన్నవించారు. దీనిపై స్పందించిన చైర్మన్ వార్డుల్లోని ప్రతి సమస్యను పరిష్కరించేందుకు ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి సుముఖంగా ఉన్నారని ఇప్పటికే రూ.5 కోట్లకు పైగా నిధులతో పట్టణంలోని పలు అభివృద్ధి పనులను పూర్తి చేశారని చెప్పారు. ప్రజా సమస్యల రహిత మున్సిపాలిటీగా మాచర్లను తీర్చిదిద్దడమే ఎమ్మెల్యే జూలకంటి లక్ష్యమని మరో 11 కోట్ల నిధులతో చేయవల్సిన అభివృద్ధి కార్యక్రమాలను ఇప్పటికే గుర్తించడం జరిగిందన్నారు. మదార్ ఎంతో ఆరోగ్యం ఉండాలని పట్టణంలోని తెలుగు బాప్టిస్ట్ చర్చ్ సంఘకాపరి రవి ప్రత్యేక ప్రార్థనలు చేశారు. మున్సిపల్ చైర్మన్ ను కలిసిన వారిలో 20 వార్డు టీడీపీ నాయకులు మాచర్ల వాసు, ప్రకాశ్, దేవానంద్, డప్పు కళాకారులు జెట్టిపాలెం వెంకటేశ్, జాంబవ రాము, మంగాబాయ్ తదితరులు ఉన్నారు.



## పండుగ వాతావరణంలో తెలుగుదేశం పార్టీ మహానాడు నిర్వహిస్తాము:మంత్రి నారా లోకేష్



**మంగళగిరి, ఆకాంక్ష:** కడపలో పండుగ వాతావరణంలో తెలుగుదేశం పార్టీ మహానాడును నిర్వహిస్తామని విద్య,ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు. మహానాడు ఏర్పాట్లపై పొలిట్ బ్యూరో సమావేశానికి ముందు మంగళగిరిలోని తెలుగుదేశం పార్టీ జాతీయ కార్యాలయంలో మహానాడు కమిటీల కన్వీనర్లు, కో కన్వీనర్లతో పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ సమావేశం నిర్వహించారు. మహానాడు ఏర్పాట్ల గురించి నేతలతో సుదీర్ఘంగా చర్చించారు. ఈ సందర్భంగా పలువురు మంత్రులు, సీనియర్ నేతలకు బాధ్యతలు అప్పగించారు. పొలిట్ బ్యూరో సమావేశంలో మహానాడు ఏర్పాట్లపై మంత్రి నారా లోకేష్ ఆధ్వర్యంలోని మంత్రుల కమిటీ నివేదిక ఇవ్వనుంది. ఈ సందర్భంగా మంత్రి నారా లోకేష్ మాట్లాడుతూ అన్న ఎన్టీఆర్ దగ్గర నుంచి పండుగ వాతావరణంలో మహానాడును నిర్వహించడం జరుగుతోంది. పార్టీ కష్టకాలంలో ఉన్నా, అధికారంలో ఉన్నా మహానాడును నిర్వహించాం. గత ప్రభుత్వంలో మహానాడుకు అడుగడుగునా ఇబ్బందులు పెట్టారు. అయినా ప్రజలు స్వచ్ఛందంగా తరలివచ్చి విజయవంతం చేశారు. పార్టీ ఆవిర్భావం తర్వాత చరిత్రలో ఎన్నడూ లేనివిధంగా తిరుగులేని మెజార్టీ సాధించాం. వసతి, రవాణకు ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని ఈ సందర్భంగా నేతలకు దిశానిర్దేశం చేశారు. మూడు రోజుల పాటు మహానాడు నిర్వహించాలని సమావేశంలో నిర్ణయించారు. మొదటి రోజు తెలుగుదేశం పార్టీ విధి విధానాలు, సిద్ధాంతాలు, కార్యాచరణపై చర్చించనున్నారు. రెండో రోజు రాష్ట్రం కోసం కూటమి ప్రభుత్వం చేపట్టిన పలు అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలపై రూపొందించిన తీర్మానాలపై చర్చ జరగనుంది. మూడో రోజు బహిరంగ సభ నిర్వహించనున్నారు. పార్లమెంట్ మహానాడు, నియోజకవర్గ మహానాడు నిర్వహణపైనా సమావేశంలో చర్చించారు. ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు, మంత్రులు అనగాని సత్యప్రసాద్, నిమ్మల రామానాయుడు, ఎస్.సవిత, పి.నారాయణ, గొట్టిపాటి రవికుమార్, డాక్టర్ డోలా బాలవీరాంజనేయ స్వామితో పాటు సీనియర్ నేతలు బీద రవిచంద్ర యాదవ్, ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, దామచర్ల సత్య, రెడ్డప్పగారి శ్రీనివాస రెడ్డి, వీరంకి వెంకట గురుమూర్తి, మంతెన రామరాజు, సి.భూపేష్ రెడ్డి, ఎమ్మెల్యేల జ్యోతుల నెహ్రూ, ఆర్.మాధవి రెడ్డి, జీవీ ఆంజనేయులు, మంతెన సత్యనారాయణ రాజు, చింతకాయల విజయ్ తదితరులు పాల్గొన్నారు.

## సెమీ కండక్టర్ల విషయంలో దేశం స్వావలంబన

- మరో సెమీ కండక్టర్ యూనిట్ ఏర్పాటు
- కేంద్ర క్యాబినెట్ కీలక నిర్ణయం
- అశ్వినీ వైష్ణవ్ వెల్లడి

**న్యూఢిల్లీ, మే14 ( ఆకాంక్ష):** సెమీ కండక్టర్ల విషయంలో దేశం స్వావలంబన సాధించే దిశగా కేంద్రం మందడుగు వేసింది. మరో సెమీ కండక్టర్ యూనిట్ ఏర్పాటుకు కేంద్ర క్యాబినెట్ ఆమోదం తెలిపింది. రూ.3,707 కోట్ల పెట్టుబడితో ఉత్తరప్రదేశ్‌లోని జెవార్‌లో ఆరో యూనిట్ ఏర్పాటుకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఎలక్ట్రానిక్స్ ఉత్పత్తి రంగంలో ప్రపంచ ప్రసిద్ధి గాంచిన 'హోన్ హాయ్ టెక్నాలజీ' గ్రూప్‌నకు చెందిన 'ఫాక్స్‌కాన్' హెచ్‌సీఎల్ సంయుక్తంగా ఈ సెమీకండక్టర్ ప్లాంట్‌ను ఏర్పాటు చేస్తున్నాయని కేంద్ర మంత్రి అశ్వినీ వైష్ణవ్ తెలిపారు. ఇది మొబైల్ ఫోన్లు, ల్యాప్‌టాప్‌లు, ఆటోమొబైల్స్ ఇతర పరికరాల కోసం డిస్‌ప్లే డ్రైవర్ చిప్‌లను తయారు చేస్తుందని పేర్కొన్నారు. సెమీ కండక్టర్ల రంగాన్ని మరింత ప్రోత్సహించే క్రమంలో ఈ నిర్ణయం తీసుకున్నట్లు- అశ్వినీ వైష్ణవ్ తెలిపారు.ఈ సెమీకండక్టర్ యూనిట్ నిర్మాణంతో దాదాపు 2వేల మందికి ఉపాధి లభిస్తుందని అన్నారు. సెమీ కండక్టర్ యూనిట్లలో నెలకు 3.6 కోట్ల చిప్‌లను ఉత్పత్తి చేస్తామని పేర్కొన్నారు. కండక్టర్లకు వాడే పరికరాలు కూడా భారత్‌లో తయారు చేయడానికి కృషి చేస్తున్నట్లు- పేర్కొన్నారు. ప్రస్తుతం దాదాపు 60 శాతం సెమీకండక్టర్ల పరికరాలను అమెరికా కంపెనీలే ఉత్పత్తి చేస్తున్నట్లు తెలిపారు. ఈ సాంకేతికతపై దాదాపు 70 స్టార్టప్‌లు పని చేస్తున్నాయని అశ్వినీ వైష్ణవ్ వెల్లడించారు. కొత్త విద్యా విధానం ద్వారా అకడమిక్ విద్య, పరిశ్రమల అనుసంధానానికి అవకాశాలు ఉన్నాయన్నారు. పరిశ్రమల అవసరాల మేరకు విద్యార్థులు సన్నద్ధం అవుతున్నారని పేర్కొన్నారు. ఇందులో భాగంగా 270 విద్యా సంస్థల్లో విద్యార్థులకు సెమీ కండక్టర్ల సాంకేతికతపై శిక్షణనిస్తున్నట్లు- తెలిపారు. విద్యార్థులు రూపొందించిన చిప్‌లను మొహాలీలో ఉత్పత్తి చేశారని..వాటి తయారీలో గణనీయమైన మార్పులు వచ్చినట్లు- పేర్కొన్నారు. టెలికాం విభాగం కోసం యూనివర్సిటీలో 5జీ ల్యాబ్‌లు ఏర్పాటు చేస్తున్నామన్నారు. ప్రస్తుతం యూనివర్సిటీ-ల్లో ఇన్‌క్యుబేటర్ల ఏర్పాటు జరుగుతోందని అన్నారు.

## ఆధిపత్య పోరే హత్యకు కారణం

### వీరయ్య చౌదరి కేసును ఛేదించిన పోలీసులు

**ఒంగోలు,మే14 ఆకాంక్ష):** తెదేపా నేత, మాజీ ఎంపీపీ ముప్పవరపు వీరయ్య చౌదరి హత్య కేసు మిస్టరీని ఎట్టకేలకు పోలీసులు ఛేదించారు. ఈ హత్య కేసులో 11 మంది నిందితులను గుర్తించామని జిల్లా ఎస్పీ దామోదర్ వెల్లడించారు. బుధవారం విలేకర్ల సమావేశంలో ఎస్పీ దామోదర్ మాట్లాడుతూ.. 9 మంది నిందితులను అరెస్టు చేశామన్నారు. మరో ఇద్దరు నిందితులు పరారీలో ఉన్నారని చెప్పారు. మృతుడు వీరయ్య స్వగ్రామం అమ్మనబ్రోలుకి చెందిన ఆళ్ళ సాంబయ్య ఈ హత్య కేసులో ప్రధాన కుట్రదారుడిగా తమ దర్యాప్తులో గుర్తించామన్నారు.ప్రకాశం జిల్లా నాగులుప్పలపాడు మండలం అమ్మనబ్రోలుకు చెందిన వీరయ్య చౌదరి ఏప్రిల్ 22వ తేదీ సాయంత్రం 7.30 గంటల సమయంలో ఒంగోలులోని ఆయన కార్యాలయంలో దారుణ హత్యకు గురయ్యారు. కత్తులతో ఆయన్ను 53సార్లు విచక్షణారహితంగా పొడిచి హతమార్చారు. ఆపై స్కూటీ, ద్విచక్ర వాహనంపై పరారయ్యారు. అధికార పార్టీ నేత హత్యతో జిల్లా పోలీసులు దర్యాప్తును ప్రతిష్ఠాత్మకంగా తీసుకున్నారు. 9 మంది నిందితులను అరెస్టు చేసి బుధవారం మీడియా ముందు ప్రవేశపెట్టారు. కేసు వివరాలను జిల్లా ఎస్పీ ఆర్.దామోదర్ వెల్లడించారు. వీరయ్య చౌదరి హత్యకు ప్రధాన సూత్రధారి ఆళ్ల సాంబయ్య అలియాస్ సిద్ధాంతి. అమ్మనబ్రోలు గ్రామంలో అధిపత్యపోరే హత్యకు ప్రధాన కారణం. రాజకీయ కక్షలతో పాటు- ఇసుక వ్యవహారంలోనూ సాంబయ్యతో వీరయ్య చౌదరికి విభేదాలున్నాయి. ఈ నేపథ్యంలో కిరాయి వ్యక్తుల సాయంతో వీరయ్యచౌదరిని హతమార్చారు. బోర్లగుంట వినోద్ కుమార్, తువ్వర వంశీకృష్ణ, బెల్లంకొండ వెంకట గౌతమ్, మన్నెం తేజ, మార్టూరి కిరణ్ కుమార్, షేక్ సమీర్, ఆళ్ల సాంబయ్య, వీరగంధం దేవేంద్రనాథ్ చౌదరి, తోట శ్రీనివాసరావులను అరెస్టు చేశాం. నిందితుల వద్ద నుంచి 7 సెల్‌ఫోన్లు, 3 కత్తులు స్వాధీనం చేసుకున్నాం అని ఎస్పీ వివరించారు.




## నగరాన్ని గుంతలు లేని నగరంగా ఉంచాలి

### విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర




**విజయవాడ, ఆకాంక్ష:** నగరాన్ని గుంతలు లేని నగరంగా ఉంచాలని విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యాన చంద్ర అన్నారు. బుధవారం ఉదయం తన పర్యటనలో భాగంగా మిల్క్ కాలనీ క్రాంబే రోడ్ సింగ్ నగర్ పరిసర ప్రాంతాలన్నీ క్షేత్రస్థాయిలో పరిశీలించారు.ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ నగరంలో రోడ్ పైన గుంతలను ఎప్పటికప్పుడు సచివాలయం సిబ్బంది తమతమ సచివాలయం పరిధిలో పరిశీలించి, చర్యలు తీసుకుంటూ రోడ్ల పైన ఎటువంటి గుంతలు లేకుండా చూసుకోవాలని అన్నారు. సింగ్ నగర్ ఫైర్ స్టేషన్ వద్ద ఉన్న పార్కులో ప్రవేశ ద్వారమును ఏర్పరిచి ఆహ్లాదకరమైన వాతావరణాన్ని ప్రజలకు అందించే విధంగా పార్కులోని మొక్కలు ఉండేలా చర్యలు తీసుకోవాలని డిప్యూటీ డైరెక్టర్ హార్టికల్చర్ రామ్మోహన్ ని ఆదేశించారు.నగరంలో పారిశుధ్య నిర్వహణలో ఎటువంటి లోపం లేకుండా చూసుకోవాలని ఎప్పటికప్పుడు రోడ్లపై ఉన్న వ్యర్థాలను తీసివేయాలని, గార్బేజ్ పాయింట్స్ పై శ్రద్ధ వహించాలని అన్నారు. ఈ పర్యటనలో ఇన్చార్జిచేస్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ గోపాల్ కృష్ణ నాయక్, ఛీఫ్ సిటీ ప్లానర్ సంజయ్ రత్నకుమార్, డిప్యూటీ సిటీ ప్లానర్ చంద్రబోస్, డిప్యూటీ డైరెక్టర్ హార్టికల్చర్ రామ్మోహన్, అసిస్టెంట్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ అన్నపూర్ణ, శానిటరీ సూపర్వైజర్లు, ఇన్స్పెక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

## ఎంపి కేశినేని శివనాథ్ (చిన్ని)ను మర్యాదపూర్వకంగా కలిసిన ఏపీ ప్రెస్ అకాడమీ చైర్మన్ ఆలపాటి సురేష్



**విజయవాడ, ఆకాంక్ష :** ఏపీ ప్రెస్ అకాడమీ చైర్మన్‌గా నియమితులైన సీనియర్ జర్నలిస్ట్, రచయిత ఆలపాటి సురేశ్‌కుమార్ ఎంపి కేశినేని శివనాథ్ (చిన్ని) ను మర్యాదపూర్వకంగా కలిశారు. గురునానక్ కాలనీలోని విజయవాడ పార్లమెంట్ కార్యాలయం ఎన్టీఆర్ భవన్ కి బుధవారం విచ్చేసిన ఆలపాటి సురేష్ కి ఎంపి కేశినేని శివనాథ్ సాదర స్వాగతం పలికారు. ఏపీ ప్రెస్ అకాడమీ చైర్మన్‌గా నియమితులైన ఆలపాటి సురేష్ కి అభిందనలు తెలపటంతో పాటు శాలుతో సత్కరించి బుద్దుడి ప్రతిమను బహుకరించారు. తనకి అభినందలు తెలిపిన ఎంపి కేశినేని శివనాథ్ కు ఆలపాటి సురేష్ కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ మంతెన సత్యనారాయణ రాజు, ఏపీ బిల్డింగ్ అదర్ కనస్ట్రక్షన్ వర్కర్స్ అడ్వయిజరీ కమిటీ చైర్మన్ గొట్టుముక్కల రఘురామరాజు, రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి జంపాల సీతారామయ్య, టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి నాగుల్ మీరా, ఎన్టీఆర్ జిల్లా తెలుగు రైతు సంఘం అధ్యక్షులు చెరుకూరి రాజేశ్వరరావు ,టిడిపి సీనియర్ నాయకులు బొప్పన భవకుమార్, టిడిపి యువనాయకుడు దేవినేని చందు పాల్గొన్నారు.

## ఎంపి కేశినేని శివనాథ్ (చిన్ని) ను మర్యాదపూర్వకంగా కలిసిన టిడిపి కొటికలపూడి గ్రామ నూతన కార్యవర్గం



**విజయవాడ, ఆకాంక్ష:** మైలవరం నియోజకవర్గం ఇబ్రహీంపట్నం మండలంలోని కొటికలపూడి గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడిగా నూతనంగా ఎంపికైన అర్జా సుధాకర్ సుధాకర్ తోపాటు, నూతనంగా ఎంపికైన పార్టీ నూతన కార్యవర్గ సభ్యులు కేశినేని శివనాథ్ ను మర్యాదపూర్వకంగా కలిశారు.గురునానక్ కాలనీలోని విజయవాడ పార్లమెంట్ కార్యాలయం ఎన్టీఆర్ భవన్ లో బుధవారం ఎంపి కేశినేని శివనాథ్ ను కలిసి గ్రామ పార్టీలో నూతన కార్యవర్గ సభ్యులుగా తమకి అవకాశం కల్పించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఎంపి కేశినేని శివనాథ్ కొటికలపూడి గ్రామ తెలుగు దేశం పార్టీ అధ్యక్షుడిగా ఎంపికైన అజ్జా సుధాకర్ కు అభినందనలు తెలపటంతో పాటు శాలువాతో సత్కరించి పుష్పగుచ్ఛం అందించారు.ఉపాధ్యక్షుడుగా ఎన్నికైన కొలాకాని తిరుపతి రావు, సెక్రటరీ గంద్రాల కిషోర్ తోపాటు ఇతర కార్యవర్గ సభ్యులకి ఎంపి కేశినేని శివనాథ్ అభినందనలు తెలిపారు.ఈకార్యక్రమంలో మాజీ ప్రెసిడెంట్ మల్లేటి రామారావు, వైస్ ఎంపీపీ బండి వెంకటేశ్వరరావు, టిడిపి గ్రామ సీనియర్ నాయకులు నాగేశ్వరరావు, వెంకటేశ్వరరావు, వీర్ల వెంకయ్య, శ్రీనివాసరావులతో పాటు తదితరులు పాల్గొన్నారు.

## ఎంపి కేశినేని శివనాథ్ (చిన్ని)ను మర్యాదపూర్వకంగా కలిసిన కుమ్మరి శాలివాహన సంక్షేమ అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ పెరిపి ఈశ్వర్

**విజయవాడ, ఆకాంక్ష:** కుమ్మరి శాలివాహన సంక్షేమ అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ గా నియమితులైన పెరిపి ఈశ్వర్, ఎంపి కేశినేని శివనాథ్ (చిన్ని) ను మర్యాదపూర్వకంగా కలిశారు. గురునానక్ కాలనీలోని విజయవాడ పార్లమెంట్ కార్యాలయం ఎన్టీఆర్ భవన్ లో బుధవారం ఎంపి కేశినేని శివనాథ్, ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్ లను కలిశారు. కుమ్మరి శాలివాహన సంక్షేమ అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ గా నియమితులైన పెరిపి ఈశ్వర్ కి ఎంపి కేశినేని శివనాథ్ అభినందనలు తెలపటంతోపాటు ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్ తో కలిసి శాలువాతో సత్కరించి వెంకటేశ్వరస్వామి ప్రతిమను బహుకరించారు. తనపై నమ్మకంతో కుమ్మరి శాలివాహన సంక్షేమ అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ గా అవకాశం కల్పించినందుకు ఎంపి కేశినేని శివనాథ్ (చిన్ని), ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్ కు పెరిపి ఈశ్వర్ కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఏపీ బిల్డింగ్ అదర్ కనస్ట్రక్షన్ వర్కర్స్ అడ్వయిజరీ కమిటీ చైర్మన్ గొట్టుముక్కల రఘురామరాజు, టిడిపి రాష్ట్ర కార్యదర్శి గన్నే ప్రసాద్ (అన్న), టిడిపి సీనియర్ నాయకులు బొప్పన భవకుమార్, రాష్ట్ర తెలుగు యువత ప్రధాన కార్యదర్శి దేవినేని చందు పాల్గొన్నారు.